


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 27 ఆగష్టు 2025 | పేజీలు 8




# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

- యూరియాకు కొరత లేదు.. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు
- ప్రతియూరియా విక్రయించే పి.ఏ.సి.ఎస్., ప్రైవేట్ ఎరువుల డీలర్ షాపుల వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలు అప్పగించాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎం.ఎల్.సి.లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లు, ఎస్.పి.లు, అధికారులతో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్‌లు,ఎస్.పి.లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర. ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావురావు తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లు, జిల్లా వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారిగా యూరియా లభ్యత, సరఫరా, ఇండెంట్ ఎంత అవసరం సమీక్షించారు. సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహబూబ్‌నగర్‌శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, నారాయణపేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణికా రెడ్డి,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లు జిల్లాల వారీగా పంటల సాగుఅంచనా, సాగు అయిన పంటల వివరాలు, యూరియా ఇండెంట్, స్టాక్ లభ్యత, సరఫరాపై తీసుకున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి ఎరువుల డీలర్ లపై,నకిలీ విత్తనాలు విక్రయించిన, అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లను ఆయన ఆదేశించారు. యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్రంతో,కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు షాపులలో ఎక్కువ రేటుకు యూరియా విక్రయిస్తూ యూరియాతోపాటు గ్రాన్యూల్స్ కొంటేనే ఇస్తామని చెబుతున్నారని అలాంటి షాపులు కానీ సొసైటీలలో కానీ అధిక ధరలకు విక్రయిస్తే వాటిని వెంటనే సీజ్‌చేసి తగుచర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులలో యూరియా దొరకదేమో అనే భయాందోళనలు ఉండకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు. యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఎప్పటి కప్పుడు రేకుల వారీగా వచ్చిన యూరియా ఇండెంట్ ను అవసరం ఉన్న చోట సమర్థంగా పంపిణీకికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్‌ల వద్ద ఉన్న స్టాక్ సక్రమంగా సరఫరా అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల షాప్,పి. ఏ.సి.ఎస్, ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క షాప్‌కు ఒక అధికారిని నియమించాలని, వారికి బాధ్యతలు అప్పగించాలని, యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది, ఎంత సరఫరా చేశారు తదితర



మిగతా 2లో

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఖిల్లాగణపురంలోవే సైడ్ మార్కెట్‌తో తొలగిన ట్రాఫిక్ ఇబ్బందులు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- 30 మందికి కళ్యాణలక్ష్మి. షాదీ ముబారక్, 23 మందికి సీఏంఅర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మరో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంత్రి పొంగులేటికి వినతి గణపసముద్రం భూ నిర్వాసితు లకు వారి డిమాండ్కు తగ్గట్టుగానే నష్టపరిహారం వేసైడ్ మార్కెట్‌తో తొలగిన ఇబ్బందులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రానున్న 3 సంవత్సరాల్లో వనపర్తి నియోజక వర్గంలోని నిరుపేదలందరికీ పక్కాఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యమని, వనపర్తి నియోజక వర్గంను సంబంధిత గృహనిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దత్తత నియోజకవర్గంగా తీసుకోవడం జరిగిందని ఇళ్ల మంజూరుకు ఇబ్బందులు ఏమి ఉండవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించినవే సైడ్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు ఈ మార్కెట్ నిర్మాణంతో ఖిల్లాఘణపురం మండల చిరువ్యాపారులందరికి మార్కెట్ ఇబ్బందులు తొలిగాయని ఆయన పేర్కొన్నారు మార్కెట్లో వ్యాపారాస్తులకు డిప్పు పద్ధతి ద్వారా వారివారి స్థలాలను కేటాయిస్తారని అప్పటివరకు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు అనంతరం మండల పరిధిలోని 30 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 23 మంది సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించే ఎమ్మెల్యే మాట్లాడారు



మిగతా 2లో

# పచ్చదనం పర్యావరణంతోనే ఆరోగ్యం

## - వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** పచ్చదనం పర్యావరణంతో వనసంపదాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు హాజరై మొక్కలు నాటారు. ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొందిస్తోందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందున భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని పచ్చదనాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలోనూ మొక్కల పెంపకంపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఇది ఒక కార్యక్రమం కాదని, మన సమాజ బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రస్తుతం వాహనాలు ఎక్కువై కాలుష్యం వాతావరణం కలుషితం అవుతుందని మన ప్రాంతాలలో మొక్కలు మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ మెరుగౌతుం దని దీంతో ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటివాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటంతో,అందరూ జిల్లాలో పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. పెరుగుతున్న

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
27 ఆగష్టు 2025

## విద్యాభివృదికి విశేష కృషి : దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగవారం దేవరకద్ర లోని శ్రీనివాస్ గార్డెన్స్ లో జరిగిన మండల స్థాయి టి ఎల్ యం మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యం ఈ ఓ బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టిఎల్‌యం మేళాలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. అద్భుతంగా బోధనోపకరణలను తయారు చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయంఓ. శ్రీనివాస్, యంపిడిఓ శ్రీనివాస్ రావు, ఎమ్మార్వో కృష్ణయ్య, యంఈఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్‌యం కె.నాగేంద్రమ్మ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, సుచరిత, గౌరి శంకర్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, శంకర్, కృష్ణయ్య, పవన్, సుదర్శన్ గౌడ్, ఉపాధ్యాయులు పెద్ద. ఎత్తున పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

20నెలలో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతికుటుంబానికి నేడు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సన్న బియ్యం పంపిణీ నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే నేడు హామీలను అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు రైతులకు యూరియా కొరత ఎక్కడ లేదని మనకు ఇవ్వాల్సిన యూరియాను ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ఇబ్బందులతో ఆటలాడుకుంటుందని ఆయన విమర్శించారు వనపర్తి నియోజకవర్గంలో గతంలో తవ్విన కెనాల్లకు బొక్కలు పెట్టి అభివృద్ధి చేశామని బిల్లులు దండుకున్న నాయకులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఘణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వారి డిమాండ్‌కు తగ్గట్టుగానే ఎకరాకు 12 లక్షల 60 వేల రూపాయలను చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్, సాయి చరణ్ రెడ్డి క్యామ వెంకటయ్య, వెంకట్రావు, రవి నాయక్, ఆగారం ప్రకాష్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, గంజాయి రమేష్ మార్కెట్ యార్డ్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పర్యావరణంతోనే ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని, అందరూ సమిష్టిగా ముందుకు రావాలని కోరారు. ఈ విధంగా అవగాహన విస్తరించి భావితరాలకు శుభ్రమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని అన్నారు.జిల్లాకు కేటాయించిన 15 లక్షల మొక్కల లక్ష్యంలో ఇప్పటి వరకు 88 శాతం పూర్తి అయిందని తెలిపారు. జూలై%-%సెప్టెంబర్ నెలల్లో సమృద్ధిగా వర్షాలు ఉండే ఈ సమయంలో అన్ని శాఖలు తమ లక్ష్యాలను పూర్తిగా సాధించి, నాటిన ప్రతి మొక్కను భాద్యతగా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ అధికారి ఐ.ఎఫ్.ఎస్. మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు.గద్వాల్ జిల్లాలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖకు 6.8 లక్షలు, హార్టికల్చర్ శాఖకు 2 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు 3.6 లక్షలు, మున్సిపాలిటీలకు 6 లక్షల మొక్కల లక్ష్యాలు కేటాయించబడ్డాయని వివరించారు.ఇప్పటికే జిల్లాలో గణనీయమైన లక్ష్య సాధన జరగిందని తెలిపారు. మెడికల్ కళాశాల ఆవరణలో 100 చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. గద్వాల్ అటవీ ప్రాంతం తక్కువ విస్తీర్ణంలో ఉన్నందున,నాటిన ప్రతి మొక్కను ప్రాణంలా భావించి కాపాడుకొని పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్,మాజీ ఎంపీపీ విజయ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు ప్రజా సమస్యలను చర్చించాలి

### - హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్




**పాలమూరు మేజర్ న్యూస్:** డబ్బు,మతం, ఓట్ల రాజకీయాలు కాదు ప్రజా సమస్యలపై పాలకులు చర్చించాలని హైకోర్టు రిటైర్డ్ చర్చి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగిన అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలో ఆయన ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, దొరకడం లేదని, యూరియాకోసం ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. రైతాంగ సమస్యలపై పెట్టనందునే రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలితో అలమట్టించే వాళ్ళ సంఖ్య పెరుగుతుందని, నాణ్యమైన విద్యా, వైద్యం అందడం లేదని, అణిచి వేత, అవినీతి పెరిగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల తరఫున ప్రశ్నించేవాళ్ల గొంతు నొక్కుతుందని విమర్శించారు. ఉపరాష్ట్రతి ఎన్నికల్లో ప్రతిపక్షాలు జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీలో నిలబెడితే అయనపై నక్సలైట్ సానుభూతి పరుడని, సల్వాజుడుంను నిషేదించడని ఆరోపణలు అందుకు నిదర్శనం అన్నారు. తీర్పులు ఇచ్చేటప్పుడు ఎవరు, ఏపార్టీ అని చూసి తీర్పులు ఇవ్వరని చెప్పారు. ఏతీర్పు అయినా రాజ్యాంగానికి లోబడి ఉన్నాయా లేదా అని చూడాలన్నారు. రాజ్యాంగం పట్ల, కోర్టుల పట్ల అవగాహన, గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి మాటలు మాట్లాడుతారని తెలిపారు. రైతాంగం పట్ల, ప్రజల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరులను ప్రజలు గమనించాలని కోరారు. ప్రాజెక్టుల పేరుతో మార్కెట్ ధరలను పరిగణలోకి తీసుకోకుండానే, అరకొర పరిహారం ఇచ్చి రైతులను రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు. లక్షల కోట్ల సంపద కలిగిన కలిగిన పెట్టుబడిదారుల ఆదాయాన్ని దేశ తలసరి ఆదాయంగా చూపటం సరైంది కాదని,పేదల ఆదాయం పెరిగినప్పుడే దేశ అభివృద్ధి చెందినట్లని పాలకులు గుర్తించడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను కూలదోసి రైతు రాజ్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది దామోదర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత రైతు వ్యతిరేక విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని, రైతు రాజ్యం కై కొట్లాడాలన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెజి.రాంచందర్, రైతులు సంగటితంగా లేనందువల్లే ప్రభుత్వాలు, పెట్టుబడి దారులు మోసం చేస్తున్నారని, భూమి కోసం బూస్వాములకు వ్యతిరేకంగా ప్రాణాలు తెగించి పోరాడిన చరిత్రను స్ఫూర్తిగా తీసుకోని భవిష్యత్తులో పోరాటాలలు నిర్వహించాలన్నారు. సభలో పంజాబ్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ రైతు నాయకులు సందేశాలు ఇచ్చారు. రైతు సభలకు మద్దతుగా పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ ఎం. రాఘవచారి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. కృష్ణ, టియుసిఐ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్. పద్మ, పి వైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి సీతారాం,రైతు సంఘం నాయకులు వి. ప్రభాకర్, ఉపాధ్యక్షులు గుమ్మడి నర్సయ్యా, చిన్న చంద్రన్న, బి. రాము. సి ఎచ్ రాం చందర్ పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యం చేసే విదంగా జర్నలిస్టులు ముందుకు రావాలి



**కోస్గి మేజర్‌న్యూస్:** సమాజంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేసేందుకు జర్నలిస్టులు ముందుకు రావాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోస్గి మండలకేంద్రంలోని అంబేద్కర్ పార మెడికల్ కళాశాలలో జరిగిన టీయూడబ్ల్యూజే మండల కార్యవర్గసమావేశంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన మార్పులు తేవడానికి టియుడబ్ల్యూజి నిరంతరం కృషి చేస్తూనే ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంఘం హర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టు సైతంతమ బాధ్యతలను విస్మరించకుండా నియమ నిబంధనలతో పనిచేయాల్సిందని సూచించారు. జర్నలిస్టు ముసుగులో సైతం అక్రమాలకు పాలు పెడితే యూనియన్ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా వెనకాడమని అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యతోపాటు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే విధంగా ఈరోజు టియుడబ్ల్యూజే కృషి చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వాటిని ఆధారంగా వార్తలు రాయొద్దని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతనే వార్తగా పెట్టాలని సూచించారు. ఈనెల 30 న నారాయణపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్నిటీయూ డబ్ల్యూజే సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మీడియా ప్రతినిధులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరం గోడ పత్రికను విడుదల చేసారు. ఈకార్యక్రమంలో టీయూ డబ్ల్యు జే జిల్లా ఎడ్యుకేషన్ ఇంచార్జి రాజేష్, హెల్త్ కమిటీ ఇంచార్జి సంజీవ్, రఘు ఘణప, సురేష్, మండల అధ్యక్షుడు శంకర్, టీయూడబ్ల్యూజే నాయకులు అజీజ్, మసుల వెంకట్, చంద్రశేఖర్, శ్రీనివాస్, మోహన్, సల్మాన్ రాజ్, అతిక్, మల్లేష్, ప్రవీణ్, దత్తు, చైతన్య, రమేష్ గౌడ్, తహసీన్, రషీద్, రాజు ఉన్నారు.

## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

విషయాలపై పక్కాగా మానిటర్ చేయాలని అన్నారు.పోలీస్ అధికారులు కూడా వ్యవసాయ అధికారులు,ప్రతిషాప్‌వారిగా నియమించిన అధికారులతో సమన్వయం చేసుకోవాలని, యూరియా సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. యూరియా, ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్న ప్రైవేట్ డీలర్లతో, శాసనసభ్యులతో జిల్లా కలెక్టర్‌లు సమావేశం నిర్వహించి వారికి యూరియా సరఫరా పై తగు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. అదే విధంగా జిల్లాలో మండలం నుండి గ్రామానికి కావలసిన యూరియా రైతులకు సరఫరాచేసేలా ప్రయోగాత్మకంగా ఒక మండలం ను తీసుకొని యోచన చేయాలని ఆయన సూచించారు. సాగుకు అవసరమయ్యే యూరియా సరఫరాపై వాస్తవిక కోణంలో కావలసిన యూరియా కు అధికారులు ఇండెంట్ పెట్టాలని సూచించారు.

- నానో యూరియా వాడకం ప్రయోజనాలు గురించి కూడా వ్యవసాయ అధికారులు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్‌లు జిల్లాలో యూరియా వచ్చిన సరఫరాపై ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా వివరించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో వరి సాగు మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఎక్కువగా నార్లు వేశారని నియోజకవర్గం రైతులు ఎక్కువ మొత్తంలో కొని నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు ప్రతి సెంటర్ ను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాలని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అవసరమైన మేర సరఫరా చేస్తామని వారికి భరోసా ఇవ్వాలని ఆయన తెలిపారు కొంతమంది డీలర్లు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించి రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రైవేట్ డీలర్‌లు యూరియాతో పాటు గుళికలు తీసుకోవాలని రైతులను, ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను కూడా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని ఆయన అన్నారు.
- అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సరఫరా చేయకుండా దాచి ఉంచి కృత్రిమ కొరత సృష్టించి రేటు పెంచి అమ్ముతున్నారని, రైతులు యూరియా వస్తలేదని ఆందోళన చెందుతున్నారని, వచ్చిన యూరియాను శాస్త్రీయంగా వాడితే సరిపోతుందని రైతులకు ఆవగాహన కలిగించాలని అన్నారు ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సక్రమంగా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నారాయణపేట శాసనసభ్యురాలు పర్ణికా రెడ్డి మాట్లాడుతూ యూరియా సరఫరాలో లోడు సమయానికి రావడం లేదని సమయానికి వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిధంగా అధికారులు యూరియా సరఫరా నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా సూచించారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా పై అధికారులు పర్యవేక్షించి సక్రమంగా సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి దేవరకద్ర, ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చి యూరియాను కొనుగోలు చేస్తారని, జిల్లా కేంద్రంలోని ఎరువుల షాపులకు ఎక్కువ యూరియా కేటాయించాలని కోరారు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వెల్దండ ఊరుకొండ మండలాలకు యూరియా ఎక్కువగా సరఫరా చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.జానకి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, నారాయణపేట ఎస్. పి. యోగేష్ గౌతమ్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎస్. పి.రావుల గిరిధర్ గద్వాల్ కలెక్టర్ బి. ఎం. సంతోష్ , ఎస్. పి. శ్రీనివాస్ రావు లు,మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

**- బజ్మే ఖాద్రియ కాజ్మియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ**



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్‌లో మిలాదున్నబీ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 31వ తేదీన హైదరాబాద్ లోని ఫలక్ నుమాలో జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దామని బజ్మె ఖాద్రియా కాజ్మియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో ఉమ్మడి జిల్లా నుంచి పాల్గొనడానికి వెళ్లే వారి కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ముస్లిం యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. ఆరోజు ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రం నుంచి బస్సు బయలుచేరుతుందని తెలిపారు. మిగతా వివరాల కోసం 9849301171, 7036604920 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో సయ్యద్ అబ్దుల్ ఖుద్దూస్ ఖాద్రీ, ఖాజా మొయినొద్దీన్, మహ్మద్ ఇలియాజ్ ముజాహిద్ ఖాద్రీ, మోసీన్ కాజ్మి, ఖాజా, అస్గర్, జమీల్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజిద్దాం



**గోపాలపేట మేజర్ న్యూస్:** మట్టివినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని జెడ్‌పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సొంతంగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను తయారు చేశారు మట్టితో పర్యావరణాన్ని కాపాడుకున్నట్లు అవుతుందన్నారు ఈరోజుల్లో మట్టితో కాకుండా తయారు చేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుందని ఈ విషయం గ్రహించాలని కోరారు చక్కగా విగ్రహాలు తయారుచేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్ఎం విజయ ఉపాధ్యాయురాలు రమాదేవి సునీత చెన్న పద్మ ప్రవీణ్ లక్ష్మీ మహేశ్వరి తదితరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడుని సన్మానించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల జిల్లా మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికైన ఆలూరు బిలకంటి రామయ్య శెట్టి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామయ్య శెట్టి అభినందించి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంత గద్వాల పట్టణ అధ్యక్షుడు ఆలూరు బిలకంటి రామయ్య శెట్టి ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలో నెలకొన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున మండల తాసిల్దార్ రామకోటి కి అందజేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకులు నర్సింన్ గౌడ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో ప్రతి గ్రామంలో రైతుల ఎదుర్కొంటున్న భూభారతి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. పెద్ద చెరువు కింద ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమంతులు తీసుకోకుండా నిర్మించబడిన నిర్మాణాలను తొలగించి ఆ యొక్క ప్రభుత్వ చెరువు కట్ట భూములను కాపాడాలని తెలుపుతూ వార్డుల్లో డ్రైనేజీ పారిశుద్ధ్య నీరు సమస్య నిర్మూలించాలని అండర్ డ్రైనేజీ పైపుల నిర్మాణం చేపట్టాలని తెలుపుతూ రైతు బజార్ ఏర్పాటు చేసి రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి. రాజేష్. సురేందర్ గౌడ్.మహేష్ శెట్టి. శ్రీరామ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి వినతి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ బిజెపి మండలఅధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి అమ్రాబాద్ మండల శాఖ తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్రాబాద్ మండల పార్టీ ఇన్చార్జి బొడ్డుపల్లి శ్రీనివాస్, జిల్లాబిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహా లక్ష్మీ పథకం ద్వారా ప్రతి నెలా ప్రతి మహిళా కు 2500 రూపాయలు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. రైతు భరోసా ద్వారా ఎకరానికి 15వేల రూపాయలు అని చెప్పి 12,000 కే కుదించి అసంపూర్తిగా అమలు చేస్తున్నారని. రుణమాఫీ 2 లక్షల రూపాయలు అసంపూర్తి, పూర్తిస్థాయిలో అమలు కాలేదని. వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు 12 వేల రూపాయలు. వరి పంటకు 500 రూపాయల బోనస్. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇల్లు లేని వారిని మరిచి కాంగ్రెస్ కార్యకర్తలకే కట్టబెట్టడం. యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని విద్యార్థులను మోసం చేయడం. నిరుద్యోగ భృతి ప్రతి నెల 4000 రూపాయలు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటును విస్మరించిందని. చేయూత పథకం ద్వారా ప్రతి నెల వృద్ధాప్య పింఛను 4వేల రూపాయలు ఇస్తామని చెప్పి వృద్ధులను మోసగించడం, ఈ విధంగా 420 దొంగ హామీలు ఇచ్చి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండలశాఖ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, సాయి హనుమంతు, సాయి, వెంకటేష్, బాలకృష్ణ, తనితులు పాల్గొన్నారు.

## కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చెయ్యాలి

**- రబీ.ఖరీఫ్ సీజన్‌లకు సంబంధించిన ధాన్యాన్ని మిల్లర్లు బ్లాక్ మార్కెట్‌కు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- జాయింట్ కలెక్టర్ కిమ్య నాయక్**
**- ఖిల్లాగణపురంలో పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** కస్టమ్ మిల్లింగ్ రైస్ (%జవీ=%) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలో పర్యటించి వివిధ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లకు వానాకాలం (ఖరీఫ్) మరియు రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు మరియు వాటి సరఫరాపై తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తనిఖీలలో భాగంగా లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను సందర్శించి,అనంతరం శ్రీనివాస ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు. చివరగా, ఘన్‌పూర్ గ్రామంలోని శ్రీరామ ఇండస్ట్రీస్‌కు వెళ్లి ధాన్యం మిల్లింగ్ ప్రక్రియను, సీఎంఆర్ డెలివరీల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ బియ్యంను పౌరసరఫరాల శాఖకు అప్పగించడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని రైస్ మిల్లర్లను గట్టిగా హెచ్చరించారు. సీఎంఆర్ డెలివరీలలో ఏ మాత్రం జాప్యం జరిగినా ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణిస్తుందని, సంబంధిత రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు మరియు ప్రభుత్వ లక్ష్యాల సాధన దృష్ట్యా మిల్లర్లు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.జిల్లా పౌర సరఫరాల అధికారి (%ణజూూ%) కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ జగన్మోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎసిఎస్‌ల దగ్గర యూరియా అందుబాటులో లేకపోతే స్టాక్ అధికంగా ఉన్న ప్రైవేటు ఫర్టిలైజర్ వివరాలను నమోదు చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా స్టాక్ అందుబాటులో లేకపోతే, స్టాక్ అధికంగా ఉన్న ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాల వివరాలతో పిఏసిఎస్‌ల వద్ద బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారాం ట్రేడర్స్ అనే ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణంలో ఇప్పటివరకు ఎంత మేర యూరియా అమ్ముడుపోయింది అనే విషయాలను రిజిస్టర్ చూసి పరిశీలించారు. అదేవిధంగా ఆ దుకాణానికి సంబంధించి యూరియా నిల్వ గోడౌన్ ను సందర్శించి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో, సంబంధిత ఏఈఓ వద్ద ఇదివరకే యూరియా తీసుకొని వెళ్ళిన రైతుల వివరాలకు సంబంధించిన జాబితా తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రైతులు మళ్లీ యూరియా కోసం వచ్చినప్పుడు ఇదివరకే వారు ఎంత తీసుకొని వెళ్లారు అనే సమాచారాన్ని తనిఖీ చేయాలని ఇందుకోసం ఏఈఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా స్టాక్ అందుబాటులో లేకపోతే, స్టాక్ అధికంగా ఉన్న ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాల వివరాలతో పిఏసిఎస్‌ల వద్ద బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముందుగా చిన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరం మేరకు మాత్రమే యూరియా విక్రయించాలని, అవసరానికి మించి అదనంగా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఎకరాకు ఒక బస్తా మాత్రమే అమ్మాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం చూసి ఆ తర్వాతే ఇవ్వాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు గౌడ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి విహబ్ ఒక బలమైన వేదిక

**- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు**



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. ఐడీఓసీ సమావేశం హాల్‌నందు వీహబ్ ఆధ్వర్యంలో మహిళా పరిశ్రామిక వేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం"పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి విహబ్ ఒక బలమైన వేదికగా పనిచేస్తోందని అన్నారు. ర్యాంప్ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు, రుణాలు, శిక్షణా సదుపాయాలు, మెంటార్షిప్ అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించబడుతోందని తెలిపారు. ఈ బూట్‌క్యాంప్ ద్వారా ప్రోగ్రాం పై అవగాహన కల్పించి, మహిళా పరిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులు స్వీకరించబడ్డాయని తెలిపారు.టెక్స్టైల్స్,ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళల వంటి రంగాల్లో వ్యాపారులకి బిజినెస్ నైపుణ్యాల శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ %ౘ% డైవర్సిఫికేషన్,బ్రాండింగ్ %ౘ% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతులు అందించబడతాయని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ వ్యాపార అభివృద్ధిని వేగవంతం చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశముందని తెలిపారు. అనంతరం మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకోవ దంతో పాటు, భవిష్యత్తులో తాము చేపట్టదలచిన వ్యాపారాలపై అధికారుల నుంచి స్పష్టతలు పొందారు. వీహబ్-సోషల్ ఇంపాక్ట్ %ౘ% ఎంట్రప్రెన్యూ షిప్ డైరెక్టర్ జాహిద్ షేక్, వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, జీ.ఎం. ఇండస్ట్రీస్ రామలిం గేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్,డిపిఎం అరుణమ్మ, మెప్మ డిఎంసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్ తెరిసా జయంతి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మదర్ థెరిసా జయంతి సందర్భంగా మంగళవారం అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మరియు బస్టాండ్ వద్ద వృద్ధుల ఆశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు తాటికొండ గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురివి కృష్ణ, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు, ఫోటో గ్రాఫర్లు కేశవులు, షకీల్, శ్రీనివాసులు, అఖిల్, సైదులు, ప్రసాద్, రాజు, శివ, పరమేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే డా.వంశీకృష్ణచే పుస్తక ఆవిష్కరణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డావంశీకృష్ణ చేతుల మీదుగా మంగళవారం డా కొర్ర ఈశ్వర్ లాల్ ఓయూ రాసిన ట్రాన్స్ఫార్మింగ్ రూరల్ తెలంగాణ (మారుతున్న గ్రామీణ తెలంగాణ) అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈశ్వర్ లాల్ ఈ మధ్యనే ఓయూ 84వ స్నాతకోత్సవం లో ఇస్రో చైర్మన్ డా. నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందడం జరిగింది. ఈ పుస్తకంలో స్థానిక సంస్థలలో కొత్తగా ఎన్నిక అయిన ప్రజా ప్రతినిధులకు తెలంగాణ స్టేట్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శిక్షణా సంస్థలో పరిపాలన పరమైన అంశాలపై శిక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, భారత్ నిర్మాణం వాలంటీర్లు గ్రామ అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతం చేయడంలో యువతకు శిక్షణ వచ్చే అంశాల గురించి రచించడం జరిగిందని కొర్ర ఈశ్వర్ లాల్ తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**రేవల్లి మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం గ్రామాలలో ఆనవాయితీగా జరిగే పోచమ్మ బోనాలు మంగళవారం మండల కేంద్రం రేవల్లి, నాగపూర్, బండరాయిపాకుల గ్రామలలో ప్రజలు ఘనంగా బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బోనాల సందర్బంగా గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుండి ఎంతో నిష్ఠతో పూజ కార్యక్రమలు చేసి ఆడపడుచు లు అమ్మవారికి అప్పుడే వండిన అన్నాన్ని కుండలో ఉంచి, బెల్లం లేదా చక్కర కలిపి పెడతారు. దీనిపై పసుపు నీళ్లు ఇంకొక చిన్ని కుండలో ఉంచి. ఈ రెండు కుండల మధ్య వేప కొమ్మలను అలంకరణకు చేసి,బోనం పైన ఒక దీపాన్ని ఉంచి వాటిని తీసుకొని అందరూ కలిసి ఊరేగింపు గా డప్పు వాయిద్యాలతో గ్రామ నాభి శిలా దాటి గ్రామ సమీపంలో ని పోచమ్మగుడి వద్దకుతీసుకెళ్లి అమ్మ వారి మొక్కుబడి గా సమర్పించారు. కొందరు అమ్మ వారికి కోళ్లు, పొట్టేలు లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాలు వేడుకలు ఆయా గ్రామల ప్రజలు అంత కలిసి కుల మత బేధాలు లేకుండా ఎంతో కొలహం తో ఆనందగా జరిపారు.

## సాతాపూర్‌లో భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు : శివ రాజేశ్వరరావు



**పెద్దకొత్తపల్లి మేజర్ న్యూస్:** సాతాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పోచమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో అలంకరించిన బోనాలను మోసుకుంటూ ఊరంతా ఊరేగించి దేవతకు సమర్పించారు. డప్పుల శబ్దాలు, జానపద గీతాలు, హారతుల మధ్య పోచమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ పోచమ్మ బోనాలు మనకు కేవలం పండుగే కాదు, ఇది భక్తి, విశ్వాసానికి ప్రతీక. ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొని పంటలు బాగా పండాలన్న ఆకాంక్షతో బోనాలను సమర్పిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వర రావు, గోపాల్ రావు, మాజీ సర్పంచ్ కుందేళ్ల పద్మ, పరశురాముడు, కోల సత్యనారాయణ, ఎంపీటీసీ నారాయణరావు, వడ్డే వెంకటయ్య, జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కుందేళ్ల నగేష్, శవకుల రాజు, కుసుమకరరావు, దౌడ రవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితం కోసమే మట్టి గణనాదుల విగ్రహాలను పూజించాలి

### - అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్
### - ఐడిఓసిలో మట్టి విగ్రహాల పంపిణీ



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పర్యావరణ హితమై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ సూచించారు. ఆగస్టు 27న వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని మంగళవారంఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్యతో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ లో అమ్ముతున్న వినాయక విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పర్యావరణానికి హాని కలిగించే రంగులతో తయారు చేసి అమ్ముతున్నారని, వాటిని పూజ అనంతరం నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కాలుష్యమై పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నారు. రంగులు పర్యావరణం,నీరు కాలుష్యం కావడమే కాకుండా చాలా రోజుల వరకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం నీటిలో త్వరగా కరిగిపోకుండా ఉంటుందని తెలిపారు. అందువల్ల మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడినవారవుతారని తెలియజేశారు. బి.సి. సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ సంస్థ ద్వారా వనపర్తి జిల్లా ప్రజలకు 2000 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా రూపొందించిన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఈ.ఎస్ సురేష్, ఎ.ఒ భాను ప్రకాష్, బి.సి.సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ప్రభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా పదాధికారుల నూతన కమిటీ నియామకం



**జోగులాంబ గద్వాల మేజర్‌న్యూస్:** బీజేపీ పార్టీ గద్వాల్ జిల్లాలో కొత్త నాయకత్వాన్నీ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం మరియు వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జిల్లా పదాధికారుల కమిటీ నియామకం జరిగిందని బీజేపీ యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి తెలిపారు. ఈ నియామక పత్రాలను పదాధికారులకు అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం కమిటీ నియామకానికి సహకరించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ, యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా సి రాజేష్ అయ్యా ,జి వెంకటేశ్వర్ రెడ్డి ,ఎం నల్లారెడ్డి ,మధుసూదన్ గౌడ్, ఎల్ అనసూయమ్మ, ఎస్ సంజీవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా -రవి కుమార్ ఎక్బోటే, %ఖ.ఖ%.రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, జిల్లా సెక్రెటరీగా పి స్వప్న ,డి నాగరాజు, సుధాకర్ యాదవ్, బాలేశ్వర్ రెడ్డి,%జ%. మంజుల పద్మజ, %ఎ%.తిమ్మన్న, ట్రెజరర్ గా మీర్జాపురం రామచంద్ర రెడ్డి జిల్లా మీడియా ఇంచార్జ్ గా - తెలుగు కేశవ్, ఆఫీస్ సెక్రెటరీ దేవన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ గా- వేణు గోపాల్, ఐటీ సెల్ కన్వీనర్ గా వినిత్ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ..ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకోవడం మరియు వారి సమస్యలను అర్థం చేసుకోవడం పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం మరియు బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత జిల్లా పదాధికారులందరిదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు మండల వెంకట రాములు అక్కల రమాదేవి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్ మరియు బిజెపి నాయకులు హాజరయ్యారు.

## ఎత్తిపోతల పతకానికి ఆటంకం కలిగిస్తే రైతులు శాశ్వత సమాధి కడతారు

### - జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ఆపాలని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు జారీ వెనుక కొంత మంది నాయకుల కుట్రలు ఉన్నాయని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా బీ కే ఎస్ జోనల్ ఇంచార్జ్ వెంకోభ, నారాయణ పేట జిల్లా జాగృతి అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ అన్నారు.అమాయక రైతులను ముందు పెట్టి పర్యావరణ అనుమతులు లేవు కావున పనులు ఆపాలని కొన్ని దుష్ట శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎత్తిపోతల వలన పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదు అని తెలిపారు. జిల్లాలోని అఖిల పక్ష నాయకులు మరియు రైతులు వెంటనే ఈ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని అంటున్నారని తెలిపారు. జిల్లా రైతులకు క్షమాపణ చెప్పి ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అవుటకు సహరిస్తేనే రాజకీయ భవిష్యత్ ఉంటుందని తెలిపారు.తెరవెనుక కుట్రలు చేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల కు ఆటంకం కలిగిస్తే జిల్లా రైతులు శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని తెలిపారు.ప్రభుత్వం కూడా అన్ని రకాల అనుమతులు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఈ ఎత్తిపోతల పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగా రెడ్డి, గోపాల్ యాదవ్,సూర్యకాంత్, మైపాల్, బాలప్ప, లక్ష్మీకాంత్, మల్లికార్జున్, వెంకటప్ప,లక్ష్మీనారాయణ,అంజయ్య,తిరుపతి పాల్గొన్నారు.

## స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి సేవలు చిరస్మరణీయం



**కృష్ణ మేజర్ న్యూస్ :** దివంగత నేత మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి తన రాజకీయ జీవితం ప్రజల సంక్షేమం, అభివృద్ధికే అంకితంచేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్,శివప్ప అన్నారు. స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి 96వ జయంతి పురస్కరించుకుని మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని టై రోడ్డ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. హిందూపూర్ లోని ఉర్దూ పాఠశాలలో ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ చేసి, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్,శివప్ప మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా చిట్టెం నర్సిరెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, ఉమ్మడి మండలాల్లో ఎన్నో లిఫ్టులు ఏర్పాటు చేసి, సంగంబండ జలాశయం కింద రైతులకు వేల ఎకరాల పంటల సాగుకు నీరంధించిన భాగీరథుడు నర్సిరెడ్డి అన్నారు. ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తిత్వం అని ఆయన సేవలను కొనియాడారు. చిట్టెం నర్సిరెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య,భీమ్,శంకరప్ప, వెంకటేష్,సురేష్, తిమ్మన్న, బాల్ రాజ్ , కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా అందజేయాలి

**- దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన**
**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**
**- జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్. నాయకులు, కార్యకర్తలు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ బిజేపీల దొంగాటలో రాష్ట్ర రైతాంగం నష్టి విడుస్తున్నారనీ సకాలంలో ఎరువులు ఇవ్వక ఇచ్చామని ఒకరు ఇవ్వలేదని మరొకరు డ్రామాలు లాడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముకుంటున్నారనీ దీనిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు చేస్తే పోలీసులు అరెస్టులు చేస్తున్నారనీ బి అర్ ఎస్ నాయకులు ప్రభుత్వ తిరుపులి అసహనం వ్యక్తం చేశారు. యూరియా కొరతపై దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది అధికారులు పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా మారారు న్యాయం అడుగుతే అరెస్టులు అందుకే వినేవారు లేరు కనుక దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి ఎరువులు ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి కంచరవి, స్టార్ రహీం, డేగ మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, ఆరిఫ్, గాడిదల మోహన్, బాల్ రాజ్, నందిమల్ల సుబ్బు,అలీమ్ అనుపటి రాము,సంతోష్, ముని కుమార్, జెర్రీ, సాదిక్, వాటర్ మహబూబ్, ఖాదర్, లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, తోట శ్రీను, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బోనమెత్తిన పల్లె ప్రజలు



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బెక్కెం, అమ్మాయిపల్లి, గ్రామాలలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ దేవతలను పూజించే సాంప్రదాయం గ్రామ ప్రజల మధ్య విస్తృతంగా కంపడుతుందని. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రప్రజలు అతిగొప్పగా ఈ పండుగను జరుపుకుంటారు. ఇది అమ్మవారికి ప్రజలు తమ మొక్కును చెల్లించుకునే తరుణం. గ్రామ ప్రజలు దైవ ఆగ్రహానికి గురి అయ్యాము అని తలచి భయభక్తితో అమ్మవారిని శాంతిపచేయడానికి ఈ పండుగను జరుపుకుంటారు. గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకామ్మ, మారమ్మ, మహంకాళి మొదలైన పలుపేర్లతో కొలవబడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,రైతు కమిటీ సభ్యులు, మహిళలు మరియు యువతి యువకులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మెడిటేషన్

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో సద్గురు మహారాజ్ ఆచార్య రఘునందన చారి ఆధ్యాత్మిక విషయాలు మరియు మెడిటేషన్, చదువు, సంస్కారము ,ఏకాగ్రత పలు గొప్ప గొప్ప విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆచార్య ద్రోణాచార్యుడు గురువుగా శిష్యులను ఏ విధంగా విలు విద్యలు నేర్పి ఏ విధంగా సార్థకత చేసుకున్నారు అనే చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద కాబట్టి యువత చెడ్డ బాట పడకుండా సత్ ప్రవర్తనతో క్రమశిక్షణతో మెలగాలని గురువులు సూచించారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ కె సురేష్ ,స్టాఫ్ సెక్రటరీ శంభు లింగం ఉపాధ్యాయులు విజయ్ కుమార్ సీనయ్య సక్సేన అరుణ విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## కొన్నూరులో బైలెల్లిన బోనాలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని కొన్నూరు గ్రామంలో మంగళ వారం నాడు బోనాల పండుగ ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయాల వద్దకి ర్యాలీగా వచ్చి నైవేద్యం సమర్పించారు.సకాలం లో వర్షాలు కురిసే పాడిపంటలతో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామస్తులు కొబ్బరికాయలతో నాటు కోళ్లతో మొక్కుబడులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# వలస సహాయకేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంఆర్‌సీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ సిక్త పట్నాయక్



**కోస్గి మేజర్‌న్యూస్:** వలస సహాయ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా కలిసి మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ట్రస్టు ఫండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం కోస్గి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇందిరమ్మ గృహంలో( మోడల్ ఇందిరమ్మ ఇల్లు) ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్రాన్ని, కేంద్రానికి సంబంధించిన మొబైల్ వ్యాన్ ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిజామాబాద్, నారాయణ పేట జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ వలస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాతావరణ మార్పుల వల్ల కలిగే వైపరిత్యాలను తట్టుకునేందుకు, గ్రామాలలోని వలస కుటుంబాలకు, ఆయా కుటుంబాల మహిళలు, యువత కు వ్యవసాయ, వ్యవసాయేతర జీవనో పాది ని మెరుగు పర్చుకునేందుకు అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా సురక్షితమైన క్రమబద్ధమైన వలసల గురించి వారి మానసిక శ్రేయస్సు గురించి అవగాహన, మార్గదర్శకం చేయనున్నారని ఆమె అన్నారు. సలహాలు సంప్రదింపుల సేవలను వలస సహాయ కేంద్రం ద్వారా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. వలస సహాయ కేంద్రానికి అనుబంధంగా వలస సహాయ కేంద్రం( మారుమూల గ్రామాలకు సమాచారం, అవగాహన కోసం) మొబైల్ వ్యాన్ ఉపయోగపడుతుందన్నారు. వలస సహాయ కేంద్రం, మొబైల్ వ్యాన్ సేవలతో పాటు కేంద్రానికి అనుబంధంగా ప్రవాసీ కౌన్సిలింగ్ సెంటర్ కు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800-599-1393 పని చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని కోస్గి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన,శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. రెండేళ్ల పాటు ఈ వలస సహాయ కేంద్రం సేవలు అందుతాయని చెప్పారు. గత ఫిబ్రవరి లో జిల్లాలో వలసల గురించి తెలుసుకునేందుకు జపాన్ కు చెందిన ఓ సంస్థ సభ్యులు నారాయణపేట కు వచ్చారని ఆమె గుర్తు చేశారు. జిల్లాలో వలసల నివారణకు ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరెన్నో రావాలని తద్వారా వలసలు లేని జిల్లాగా నారాయణపేట మారాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, డీఅర్ డీ ఏ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఐ ఓ ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ష్ ఆశీర్, సంస్థ ఫీల్డ్ ఫెసిలిటెటవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సున్నం పెడుతుందీ

**- రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ**
**- విలేకరుల సమావేశంలో టీజీసీసీ రాష్ట్ర మాజీ చైర్మన్ వాల్యా నాయక్**
**- బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నదాతలు రాజులా బ్రతికారు**
**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు**



**బాలానగర్ మేజర్‌న్యూస్:** అన్నంపెట్టే రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సున్నం పెడుతుందని ఎటువంటి ముందుచూపులు లేకుండా వ్యవసాయసీజన్ ప్రారంభమైనప్పటికీ అన్నదాతలకు యూరియా పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమవుతుందని ? మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ వాల్యనాయక్ మండిపడ్డారు. మంగళవారం ఈమెరకు పెద్దయ్య పల్లి కూడలి సమీపంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సాగు చివరి దశకు చేరుకున్న ఈ కీలక సమయంలో జిల్లాల రైతులు యూరియా కొరతతో తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే, రైతుల కష్టాలను చూసి వికలాంగులు, వృద్ధులు, విద్యార్థులు తమ చదువులను పక్కనపెట్టి ఎరువుల కోసం పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో అన్నదాతలు రాజులా బతకారని తెలిపారు రైతులు ఉదయం ఆరు గంటలకే కేంద్రాల వద్దకు చేరుకుని తనవంతు త్వరగా వచ్చేలా వేచి చూడాల్సిన పరిస్థితిలు దాపరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ముందే ఊహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యూరియాను పకడ్బందీ ప్రణాళిక తోటి పంపిణీ చేసి అన్నదాతల చేత ప్రశంసలు పొందారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీపీ కమల, మాజీ సర్పంచ్ గోపి నాయక్, తిరుపతి నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, శివానంద్ రెడ్డి, మల్లేష్, భూపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబా భవాని ఆశీస్సులు అందరి పైన ఉండాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అంబాభవాని మాత ఆశీస్సులు మహబూబ్ నగర్ నగర ప్రజలందరి పైన ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీఅంబా భవాని దేవాలయం ప్రాంగణంలో 10 లక్షల రూపాయల ఎంపి ల్యాండ్స్ నిధులతో నూతనంగా నిర్మించనున్న మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణపు పనులకు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ తో కలిసి ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరులో కొలువైన అంబాభవాని అమ్మవారుగత 150 సంవత్సరాలుగా ఇక్కడపూజలు అందుకుంటున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడానని ఆయన చెప్పారు. ఈ అమ్మవారు కొలువైన ఈ దివ్య క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. మహబూబ్ నగర్ నగరాన్ని అమ్మ వారు చల్లగా చూడాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ఈ దివ్యమైన క్షేత్రాన్ని



మరింత అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల వసతులు ఈ క్షేత్రంలో ఏర్పాటు చేస్తామన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు దేవాలయం అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబా భవాని అమ్మ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం అర్చకులు ఎమ్మెల్యేకి వేదఆశీర్వాదం అందించితీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, శ్రీ అంబా భవాని ఆలయ కమిటీ సభ్యులు విశ్వనాథ్ బండేకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల రక్షణ సంరక్షణ పై అవగాహన



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుడ్డెం దొడ్డి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారిజిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల రక్షణ సంరక్షణ పై అవగాహన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు.బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద మరియు బాలల పరిరక్షణ కమిటీ మీద ఉందని అన్నారు.మరియు బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శరణ్య, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్లు నిర్మల మరియు తులసమ్మ, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడికిరాని పిల్లల ఇండ్లకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెళ్లి వారిని బడికి వచ్చే విధంగా చూడాలి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ధరూరు మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి రవీంద్ర బాబు అధ్యక్షతన ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎఫ్ ఆర్ ఎస్ అలాగే ఆన్లైన్ ఎంట్రీలు అన్ని యూనిఫార్మ్స్ కు సంబంధించిన మరియు నోట్ బుక్స్ కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఖచ్చితంగా ఎంట్రీ చేయాలని అలాగే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించి ముఖ్యంగా వర్షాకాలం అయినందున శుభ్రతతో కూడిన ఆహారం విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని తెలియజేయడం జరిగింది. మరియు పాఠశాలలో బడికిరాని పిల్లల ఇండ్లకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెళ్లి వారిని బడికి వచ్చే విధంగా ఎఫ్ఆర్ఎస్ 100% ఉండే విధంగా చూసుకోవాలని, అలాగే పదో తరగతి సంబంధించిన స్పెషల్ క్లాసులు కూడా తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు మార్లబీడు ప్రధాన ఉపాధ్యాయులు విజయ శివ కుమార్ మరియు ఉప్పేర్ ప్రధాన ఉపాధ్యాయులు సాయన్న మరియు వివిధ పాఠశాలల ప్రధానఉపాధ్యాయులు, సీఆర్పీలు ఎంఐసు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్



**లింగాల, మేజర్ న్యూస్:** హామీలను విస్మరించి తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగడతామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా దిమ్మె భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు అవస్థలు పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. గ్రామాలలో సమస్యలు పేరుకపోయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. దేశంలోనే అతి పెద్ద పార్టీ అయినా బిజెపి అతిపెద్ద బలోపేతానికి కృషి చేస్తూ గ్రామ గ్రామాన బిజెపి జెండా లను ఎగుర వేసే కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బిజెపి ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజా ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విష్ణు చారి, రాయవరం బూత్ అధ్యక్షుడు సందీప్,మండల జనరల్ సెక్రెటరీ సైదులు సత్యనారాయణ, శంకర్ ఆనంద్ రెడ్డి, మహేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### - ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నఈశ్వరప్ప అన్నారు.మంగళవారం గండీడ్ మండల కేంద్రంలో విశ్వభారతి కాలేజీ నుండి ర్యాలీగా వెళ్లి గండీడ్ గ్రామంలో తిరిగి ప్రజా సమస్యల గురించి అడిగి తెలుసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు అని నిరసన కార్యక్రమం చేపట్టి తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ యాసీన్, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర నాయకులు ఏ.వి.రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది అని రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని, సన్న వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500, తులం బంగారం ఇస్తామని మోసం చేశారని, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించడం లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటం చేస్తామని అన్నారు. ఉమ్మడి గండీడ్ మండలాన్ని మహబూబ్నగర్ జిల్లా నుండి వికారాబాద్ జిల్లాలో కలిపే వరకు పోరాటం చేస్తామని అన్నారు. జోగులాంబ జోన్లో ఉండడం వల్ల నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది అని, చార్మినార్ జోన్ లో కలిపేవరకు ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీలు కొమిరె లక్ష్మయ్య,సంజీవరెడ్డి, వికారాబాద్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మాజీ బీజేపీ అధ్యక్షులు మైపాల్ గౌడ్,ప్రభు నాయక్,ప్రధాన కార్యదర్శులు రాజు,నరహరి రెడ్డి, ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్,కిషన్ మోర్చా అధ్యక్షులు సంటెం వెంకటయ్య, బీజేవైఎం అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బీజేపీ భావాలను విద్యార్థులపై ఆపాదించొద్దు

### - యూజీసీ విడుదల చేసినలర్నింగ్ అవుట్ కమ్స్ కర్కులం ఫ్రేమ్ వర్క్ ముసాయిదను రద్దు చేయాలి

### - ఎస్ఎఫ్ఐ - పియు డిమాండ్




**మహబూబ్నగర్ పియు మేజర్న్యూస్:** యూజీసీ విడుదల చేసిన ఎల్ఓసిఎఫ్ ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు పాలమూరు యూనివర్సిటీలో యు జి సి విడుదల చేసిన ఎల్ఓసిఎఫ్ ముసాయిదాను పీజీ కళాశాల ముందు మంగళవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము రాజేష్ యాదవ్ మాట్లాడుతూ ,ఈ ముసాయిదా మూఢనమ్మకాలు, అవైజ్ఞానికమైనదని తొమ్మిది సబ్జెక్టుల కోసం లక్ఫ్ ముసాయిదాను విడుదల చేసినా, దానిపై అభిప్రాయం తెలిపేందుకు తగినంత సమయం ఇవ్వకపోవడం వల్ల ఇది పూర్తిగా అప్రజాస్వామిక వ్యతిరేకంగా మారిందిని అన్నారు. రసాయన శాస్త్రం లో సరస్వతి వందనంతో ప్రారంభమవ్వడం, వాణిజ్య సబ్జెక్టులో కౌటిల్య ఆర్థశాస్త్రం బోధన సూచన ఇవ్వడం, అలాగే స్వాతంత్ర్య సంగ్రామం కోర్సులో వీ.డి. సావర్కర్ రచించిన ద ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ పుస్తకాన్ని పాఠ్యాంశంలో చేర్చడయివన్నీ ఉన్నత విద్యను సాఫ్రనైజ్ చేయాలనే కుట్ర అని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగంలోని 51ఎ (ఎచ్)ఆర్టికల్ ప్రకారం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం వైజ్ఞానిక దృక్పథం, మానవతా భావం, పరిశోధనా ఆత్మ, సంస్కరణ ఆత్మను పెంపొందించడం. కానీముసాయిదా మాత్రం అవైజ్ఞానిక, మతపరమైన, ప్రతిగామి భావజాలాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా స్వాతంత్ర్య సంగ్రామం సిలబస్లో సావర్కర్ పుస్తకం చేర్పు భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని వదిలి దేశద్రోహులనూ మహిమాన్వితం చేసే ఆర్ ఎస్ ఎస్ ,బిజేపీ కథనాలను బలవంతంగా రుద్దడం విద్యార్థులకు మోసం చేయడమే అని విద్యలో జరుగుతున్న సాఫ్రనైజేషన్, చరిత్ర వక్రీకరణ, విద్యా వ్యవస్థ విధ్వంసం ను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. విశ్వవిద్యాలయాల్లో వైజ్ఞానిక, ప్రజాస్వామ్య, లౌకిక విద్యా వ్యవస్థ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పనిచేస్తున్నాను అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పియు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి రామచందర్, నాయకులు రమేష్, ఆంజనేయులు,గిరిబాబు,శివ,శ్రీను నాయక్,తిరుమలేశ్ పాల్గొన్నారు.

## చెన్నప్పరావుపల్లి గ్రామంలో సమస్యలపై సర్వే నిర్వహించిన సిపిఎం

### - సిపిఎం మండల కార్యదర్శి దశరథం



**పెద్దకొత్తపల్లి, మేజర్న్యూస్:** మండలంలోని చెన్నప్పరావుపల్లి గ్రామంలో స్థానిక సమస్యలను గుర్తించేందుకు మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దశరథం నాయక్ మాట్లాడుతూ గ్రామ దళితవాడలో ఉన్న 12 కోళ్ల లోతైన చెదురుబావి ప్రమాదకరంగా మారిందని, అందులో జంతువులు పడిపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మురికినీరు నిల్వ ఉండటం వల్ల మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే చెదురుబావిని పూడ్చాలని ఆయన డిమాండ్ చేశారు. సిసి రోడ్లపై నీరు నిల్వ కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, రోడ్ల ఇరుపక్కల కంపచెట్లను తొలగించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రావు కేటాయించిన దళిత ఇండ్ల స్థలాలను ఇళ్లులేని కుటుంబాలకు వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా సమీకరణ చేసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రమేష్, రాంబాబు, వెంకటస్వామి, లక్ష్మి, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యుత్ విషయంలో గణేష్ మండపాలలో తగు భద్రతా చర్యలు తీసుకోవాలి, గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు, విద్యుత్ ఏఇ శ్రీశైలం

**రేవల్లి మేజర్న్యూస్:** వినాయక చవితి వేడుకల నేపథ్యంలో ఇప్పుడు ముస్తాబు చేస్తున్న వినాయక మండపాలలో ఏ విధమైన విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండడానికి విద్యుత్ సరఫరా విషయం లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యుత్ ఏ ఇ శ్రీశైలం తెలిపారు. వినాయక మండపలను విద్యుత్ తీగ కింద లేదా ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఏర్పాటు చేయరాదాని, గణేష్ మండపానికి విద్యుత్ సరఫరా చేసే సర్వీస్ వైరు(విద్యుత్ తీగలు) అతుకులు లేకుండా చూడాలని,వర్షకాలం నేపథ్యంలో విద్యుత్ వస్తువులు తడి ప్రదేశాల ఉండకుండా చూసుకోవాలి, విద్యుత్ తీగలుకు ఇనుప పైపులు,ఇనుప వస్తువులు తాకకుండా చూసుకోవాలి. మండపానికి కావలసిన లోడు ప్రకారం తగిన సామర్థ్యమైన సర్వీస్ వైరును ప్రభుత్వం గుర్తించిన రేటెడ్ ఇన్సులేషన్ గల కేబుల్ లను మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు.మండపంలో విద్యుత్ తీగలు నేలపై ఉంచవద్దని. తప్పనిసరి అయితే సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలలో అధిక విద్యుత్ ప్రసారించకుండా సరైన ఎర్తింగ్ చేయాలన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం సంబంధిత ప్రాంత లైన్మెన్ లేదా జె.ఎల్.యం.కు తెలియజేయాలి. వారికి తెలియకుండా సరఫరా విషయంలో మార్పులు చేయొద్దన్నారు. మండపల వద్ద విద్యుత్ కోసం ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగించినట్లయితే,అటువంటి విద్యుత్ తీగల వెంట రిటర్న్ కరెంట ప్రవాహాన్ని నివారించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలో వినాయక మండపల దగ్గర ఈ సంవత్సరం ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మండపం నిర్వాహకులు, విద్యుత్ సిబ్బంది ఒకరికిఒకరు సహకరించుకోవాలని ఈ సందర్భంగా విద్యుత్ ఏ ఇ శ్రీశైలం చెప్పారు.



## సొంత ఖర్చులతోవీధిలైట్లు ఏర్పాటు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం కేంద్రం శివారులో ఉన్న ఎర్రగట్టు తాండ లో కర్రోళ్ల స్వప్న భాస్కర్ సొంత ఖర్చులతో వీధిలైట్లను ఏర్పాటు చేశారు ఎర్రగడ్డ తాండాలో వీధిలైట్ లేక రాత్రి సమయంలో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని తెలపడంతో ఆయన స్పందించి సేవా భావంతో వీధిలైట్లను ఏర్పాటు చేశారు అదేవిధంగా గోపాల్పేట మండల కేంద్రంలో కొన్నిచోట్ల వీధిలైట్లు లేకపోవడంతో కొత్తగా వీధిలైట్లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాండావాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పిఏ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డి గారి తండ్రి కీర్తిశేషులు వెల్దండ రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో కన్ను మూశారు. ఈ సందర్భంగా ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ గ్రామంలో జైపాల్ రెడ్డి కుటుంబాన్ని పలువురు రాజకీయ నేతలు పరామర్శించి, దివంగత రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మొసలి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పునుంతలకు చెందిన కొత్త ప్రవీణ్ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్, ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రానికి చెందిన చంద్రకళ అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన చంద్రకళ ఈ నెల 7వ తేదీ న హైదరాబాదులో ఉన్న తన అన్నలకు రాఖీ కట్టి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది అయితే భర్త దేవర రాముడు 13వ తేదీ రోజు అత్తకు ఫోన్ చేసి భార్య ను ఏదులకు పంపాలని ఫోను చేయగా భార్య చంద్రకళ హైదరాబాద్ కు రాలేదని తెలిపింది దీంతో భర్త రాముడు బంధువులను విచారించగా ఆచూకీ తెలవకపోవడంతో మంగళం రోజు గోపాల్పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా జరిగే వినాయక ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే చిట్టెం పర్నికారెడ్డి ఆదేశించారు. సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలో గణేష్ మార్గం గుండా నడుచుకుంటూ పరిస్థితులను గమనించారు.నేటి వినాయక ప్రతిష్టాపనతో మొదలై నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరమ్మత్తుల పై పాత బస్టాండ్ నుండి స్వయంగా గణేష్ మార్గ్ వీధుల గుండా పర్యటిస్తూ మార్గం గుండా ఉన్న విద్యుత్ వైర్లను కేబుల్ వైర్లను మార్గం మధ్యలో కాకుండా ఇరువైపులా వన్ సైడ్ వెళ్లేలా చూడాలని ఎలక్ట్రిసిటీ ఏఈ నీ ఆదేశించారు. మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బంది గుంతల మాయమైన రోడ్లను మరమ్మతు చేయాలని తెలిపారు. ఈ మార్గం గుండా ఇళ్ల నిర్మాణం కోసం పెట్టుకు న్న ఇసుకను, ఇటుకలను రాళ్లను తొలగించేలా చేయా లని ఆదేశాలిస్తూ 31 లేదా సెప్టెంబర్ ఒకటిన పూర్తిచేయాలని తిరిగి మరోసారి పర్యవేక్షిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, మాజీ చైర్మన్‌లు నాగరాజ్ సరాఫ్,బండి వేణుగోపాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కోర్టు విధులు బహిష్కరించి నిరసన గద్వాల జిల్లా కోర్టు ఎదుట నిరసన చేపట్టిన న్యాయవాదులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గద్వాల జిల్లా కోర్టు న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరుగుతడటం పట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి దోషులకు కఠినశిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కావలి నరసింహులు, ఉపాధ్యక్షులు ఎండి ఖాజ మహినుద్దీన్, మాజీ అధ్యక్షులు ఇస్మాయిల్, సుధాకర్, ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నల్లబోతుల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడండి.-ఎంఈఓ సురేష్.



**మల్దకల్ మెజర్ న్యూస్:** మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మంగళవారం ఎంఈఓ జి సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఎకో ఫ్రెండ్లీ గణపతి పేరుతో మట్టి వినాయకులను తయారు చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత నీటి పరిరక్షణ విషయాలను దృష్టి యందు ఉంచుకొని విద్యార్థులచే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలి. జిల్లా అదనపు కలెక్టర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఏఓ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిశిత, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకుర్తి గ్రామంలో టీబీ ముక్త్ భారత్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు ఏర్పాటు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో టీబీ ముక్త్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంపులో దాదాపుగా 227 మంది ప్రజలకు వారియొక్క ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. ఇందులో 117 మందికి ప్రత్యేకంగా ఎక్స్ రే ద్వారా పరీక్షించడం జరిగింది.మరియు ఐదు రకముల పరీక్షలు అనగా హిమోగ్లోబిన్ హెచ్చివిఎస్ ,ఏజీ, బీపీ ఆర్బిఎస్ లాంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎచ్ సి దామరగిద్ద మెడికల్ ఆఫీసర్ డా" స్రవంతి, డాక్టర్ అమీర్ సోహెల్ ,డాక్టర్ అంబిక పాల్గొన్నారు. అలాగే పి ఎచ్ సి దామరగిద్ద సిబ్బంది పి.నారాయణ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, శ్రీనివాసరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్, కృష్ణవేణి ఎస్ టి ఎస్ , ఏఎన్ఎం బాలచంద్రమ్మ అదే విధంగా గ్రామానికి చెందిన ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి కి ఘన నివాళి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా చిట్టెం నర్సిరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘాట్ దగ్గర పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి , పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి,పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు వినతి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని మంగళవారం మండలంలోని తహశీల్దార్ సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో అప్పులు చేసి మరీ పంటలు సాగు చేసిన రైతులు గత రెండు,మూడు వారాల కిందట ఆకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు రూ.25 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యాసంగి వరిని కొనుగోలు చేసిన ఇప్పటి వరకు రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేయకపోవడం సిగ్గు చేట్టన్నారు. వెంటనే రైతులకు భోనస్ ను వారి వారి ఖాతాలో జమ చేసి ఇచ్చిన హామీలు అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు కనకరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్ ఉమ్మడి మండల అధ్యక్షులు నర్సప్ప, ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, కార్యవర్గ సభ్యులు మహేష్, వెంకటప్ప, సింగిల్ విండో డైరెక్టర్ భీమేష్,బుగ్గప్ప, నర్సింహులు,కేశవ రెడ్డి,రాజు, కిష్టప్ప, అశోక్,రవి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పీఠం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల అందజేత



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రం లోనే శక్తి పీఠం శ్రీసంత్‌మఠ మూల మహా సంస్థానంలో మంగళవారం ఉచితంగా మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రథమంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు డా. స్వామి శాంతానంద పురోహిత్ చేతుల మీదుగా వినాయకునికి తొలి పూజ నిర్వహించి విచ్చేసిన భక్తులకు వినాయకులను ఉచితంగా అందజేశారు. స్వామి శాంతానంద పురోహిత్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని భక్తులకు ఉపదేశం ఇచ్చారు.ఈ కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, నిత్యాన్నదాన సత్రం ప్రముఖ్ బుసమోళ్ల నర్సిరెడ్డి మరియు శక్తి పీఠం ఇతర సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రం ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చట్టాలపై అవగాహన కార్యక్రమం



**జోగులాంబ గద్వాల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్. ఆదేశాల మేరకు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో గద్వాల్ టౌన్ లోని ఎమ్.ఏ.ఎల్.డి. డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు భరోసా యొక్క పని తీరు, మరియు సేవలు, పోక్సో యాక్ట్, మరియు వాటి శిక్షలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సెల్ ఫోన్ యొక్క ఉపయోగాలు, అనర్థాలు, సైబర్ క్రైమ్ గురించి, బాలికలకు చదువు ప్రాముఖ్యత గురించి, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్ – డయల్ 100, భరోసా నంబర్ – 6303923257 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భరోసా కో– ఆర్డినేటర్ శివాని, భరోసా సిబ్బంది – స్రవంతి, శ్వేత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కలందర్ భాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో రాయిచెడ్‌లో సర్వే



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలంలోని రాయిచెడ్ గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే, అధ్యయనం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అనేక సమస్యలు తమదృష్టికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరోవార్డులో సీసీరోడ్లు లేకపోవడం, విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడం, పాఠశాలలో మరుగుదొడ్లు లేవు కావడం, ఇండ్ల మధ్య ఖాళీ స్థలాల్లో చెట్లపొదలు పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామపంచాయతీకి మంజూరైన నూతన భవన నిర్మాణం టెండర్ సమస్యలతో నిలిచిపోయిందని, వెంటనే పనులు పునఃప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, వర్షాలకు ఇళ్లుకూలిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసు మల్ల సైదులు, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి గొడుగు వెంకటయ్య, సభ్యులు లక్ష్మణ్, రామకృష్ణ, మహేష్, గణేష్, తోళ్ల వెంకటయ్య, జక్కుల పెద్దమ్మ, గొడుగు బాలయ్య, కాశయ్య, ఇంజమూరి వీరయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో భద్రతా చర్యలు తప్పనిసరి



**పెద్దకొత్తపల్లి మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దకొత్తపల్లి ఎస్ఐ వి.సతీష్ సూచించారు. ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు ప్రత్యేక సూచనలు జారీ చేస్తూ మండపాలను విద్యుత్ లైన్ల క్రింద ఏర్పాటు చేయరాదు. మండపాల్లో తప్పనిసరిగా ఈఎల్‌సిబి, ఎంసీబీల అమర్చాలి. వైరింగ్ పనులు లైసెన్స్ ఉన్నఎలక్ట్రీషియన్ ద్వారానే చేయించుకోవాలని తెలిపారు. వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలని, సరైన రేటెడ్ వైర్లు, ఇన్సులేషన్ వాడాలని, సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదని సూచించారు. ఇనుప పైపుల వాడకంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎర్తింగ్‌తో కూడిన 3-పిన్ ప్లగ్‌లను మాత్రమే వాడాలని, వైర్లు నేలమీద వేయకుండా చూడాలని అన్నారు. మండపాల నిర్మాణంలో ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదు. విద్యుత్ విషయంలో చిన్న పొరపాటు కూడా ప్రమాదకరమవుతుంది. అందరూ నియమాలు పాటించి భక్తులు సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోచమ్మ బోనాల పండుగ వేడుకలు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** తెలంగాణలో ఆషాడ మాసంలో గోల్కొండ తొలి బోనం వెళ్లాక ప్రతి గ్రామాలలో పట్టణాలలో ఆనవయితీగా జరిగే పోచమ్మ బోనాలు పండుగ మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ . రంగాపురం గ్రామంలో భారీ ఎత్తున ప్రజలు పోచమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి ఎంతో నిష్ఠ తో ఆడపడుచులు. అమ్మవారికి బోనం కుండ లో ఇష్టమైన నైవేద్యంలో వండుతారు పసుపు. కుంకుమతో బోనంకొండకు పూజించి వేప కొమ్మలతొ బోనం కుండకు అలంకరణ చేసి,బోనం పైన ముంతలో పచ్చిపులుసు ఉంచి వాటిని తీసుకొని అందరూ కలిసి ఊరేగింపు గా డప్పు వాయి ద్యాల తో నాభి శిలా దాటి పోచమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి అమ్మ వారికి మొక్కుబడి ఆడపడుచులు సమర్పించారు. అమ్మ వారికి వారికి ఇందు వాహిని ఆధ్వర్యంలో కోళ్లును జట్కా పద్ధతిలో కోశారు ఆడపడుచులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రే స్వామి మాజీ కౌన్సిలర్ పార్వతి. భక్తులు జయమ్మ.పద్మ.జ్యోతి.లక్ష్మి. సూర్యవంశం పరుశరాముడు గొడుగు బాలవర్ధన్ గొడుగు శాంతన్న బాలస్వామి. ఎల్ల స్వామి తదితర భక్తులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మట్టి విగ్రహాలను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యం, శ్రీశైలం, ప్రముఖ వ్యాపారవేత జూలురి రమేష్ బాబు, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు, రసాయనలతో తయారుచేసిన విగ్రహాలతో వాతావరణం కలుషితమవుతుందని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని సీఐ నాగార్జున పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ సీఐటీయూ




**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం దరూర్ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో జరిగిన సీఐటీయు దరూర్ మండల మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల్ని శ్రమ దోపిడీ చేయడానికి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, క్యాటరింగ్, డేలీ వైస్, హౌవర్స్ బేస్డ్ పేరుతో సరికొత్త విధానాలు తీసుకొస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొంటున్నప్పటికీ, వేతనాల చెల్లింపులో వివక్ష ఎందుకని ప్రశ్నించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేక, కనీస వేతనాలు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. 2016 లోనే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని సూచించినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కన పెట్టాయని విమర్శించారు. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను ఆహ్వానించి, స్వదేశీ కార్మికులను దోపిడికి గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి ప్రైవేట్ కార్పొరేట్ అప్ప చెప్పారని విమర్శించారు.దశాబ్దాల తరబడి కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలుగా మారుస్తూ, కార్మిక చట్టాలను సైతం వారికి అనుకూలంగా మార్చారని విమర్శించారు. వేతనాలు తక్కువగా ఇవ్వడం తో పాటు అదనపు పని భారాలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికార వేధింపులు పెరిగాయని అన్నారు.సమాన పనికి సమాన వేతనం కోసం జరిగే పోరాటాలలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ధరూర్ మండల నూతన కండింగ్ కమిటీని ఎన్నుకున్నారు.కన్వీనర్ గా శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా భీమేష్,భాగ్యలక్ష్మి, మాధవి,పుష్ప,వినయ్,మోష,రాజేష్, వెంకటేష్,లక్ష్మన్న, రామాంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆశా కార్యకర్తలు ఉరుకుందమ్మ, లలిత, పుష్ప,హమాలీలు నర్సింహా, దేవదాసు,ప్రభుత్వ పాఠశాల పారిశుధ్య కార్మికుడు లక్ష్మన్న, వివోఏ లు సత్యన్న, నాగరాజు, రవాణారంగ కార్మికుడు కరెప్ప,వసతి గృహ కార్మికుడు గోపాల్ పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భర్ భారత్ కోసం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం



**ఐజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొత్త బస్టాండ్ వద్ద ప్రజలకు స్వదేశీ వస్తువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల దృష్ట్యా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆత్మ నిర్భర్ భారత్ అత్యంత అవసరం అన్నారు. మన ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, "స్వయం సమృద్ధి సాధించాలంటే ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి, విదేశీ వస్తువులను బహిష్కరించాలి" అని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉద్యమం కేవలం చరిత్రలోని ఘట్టం కాదు, మన భవిష్యత్తుకు మార్గదర్శకం. నేటి తరంలో కూడా అదే స్ఫూర్తితో మనం మెడ్ ఇన్ ఇండియా వస్తువులను వాడాలని ఆయన అన్నారు. స్వదేశీ ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు కొత్త పరిశ్రమలు, ఉద్యోగాలు ఏర్పడి నిరుద్యోగం తగ్గుతుంది. స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహం: చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, చేనేత, చేతివృత్తుల వారికి జీవనోపాధి లభిస్తుంది. విదేశీ వస్తువులపై ఆధారపడకుండా, స్వదేశీ వస్తువులను వాడడం ద్వారా దేశం బలపడుతుంది. దేశానికి మద్దతు ఇవ్వడం అంటే కేవలం జెండా ఊపడం, నినాదాలు చేయడం మాత్రమే కాదు. మన దేశంలో తయారైన వస్తువులను వాడటం ఒక దేశభక్తుల కర్తవ్యం. ప్రతి భారతీయుడు ఉత్పత్తి కొనుగోలు చేసే సమయంలో దానిపై ఉన్న "మేడ్ ఇన్ ఇండియా" ట్యాగ్ చూసి గర్వంగా ఆ వస్తువును వాడాలని ఆయన కోరారు. అలాగే వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు నుండి పూజా సామగ్రి వరకు స్వదేశీ వస్తువులను మాత్రమే వినియోగిద్దాం అని ప్రజలను కోరారు. ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా, అందరూ మట్టి గణపతులని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం. అదే నిజమైన దేశభక్తి, అదే ఆత్మ నిర్భర్ భారత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ యాదవ్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, యు.వెంకట్ రాములు, మాధవాచారి, టి.కృష్ణ, నరసింహులు, రఘు ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్కూర్ మహేష్ మాదిగ ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ



**ఐజ మేజర్ న్యూస్ :** అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ ఐజ రాజు మాదిగ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా లో దళితుల పై దాడులు అరికట్టడం లో జిల్లా అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా విఫలం అయ్యింది. దళితుల ఆస్థి, ప్రాణ లకు రక్షణ లేకుండా పోతుంది. మొన్న యాపదిన్నె రమేష్ హత్య నిన్న బుడగ జంగల మహిళా హత్య, అవి మరువక ముందే నేడు ఎల్కూర్ మహేష్ పై హత్య యత్నం. ఇంత జరుగుతున్నా జిల్లా అడ్మినిస్ట్రేషన్ లో చలనం లేదు జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు బాధిత కుటుంబాలను కానీ అట్టి గ్రామాలను కానీ సందర్శించక పోవడం మా దళిత సామాజిక వర్గం చేసుకొన్నా దురదృష్టం అంతే కాకుండా మా ఎస్సీ సామాజిక వర్గాల కు రక్షణ కవచం లా ఉన్నా ఎస్సీ ఎస్టీ చట్టం పటిష్టం గా అమలు చెయ్యకుండా ఇట్టి కేసు ల్లో స్టేషన్ బెయిల్స్ ఇస్తూ పూర్తి గా అట్టి చట్టాన్ని బలహీన పరుస్తున్నారు. దీనితో ఈ జిల్లా లో కిరాయి హత్యలు, కుట్ర పూరిత కత్తుల దాడులకు మా యొక్క దళిత బిడ్డలు బలవుతున్నారు. అలాగే గ్రామాలలో కుల వివక్షత, అంటరాని తనం నిర్మలన కోసం ప్రతి నెల 30 తారీఖు న నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం ను పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదు, ఇలా మాకు రక్షణ కవచం గా ఉన్నా చట్టాలను, హక్కుల ను నిర్వీర్యం చెయ్యడం తో మా యొక్క ఆస్థి, ప్రాణ లకు రక్షణ తో పాటు స్వేచ్ఛ లేకుండా పోతుంది. కావున జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఇకనైనా మేలు కొని మా యొక్కచట్టాలను పరి రక్షించి కిరాయి అంతకులు, కుట్ర పూరిత హత్య లకు పాల్పడుతున్నా వారి పై పీడీ యాక్టు చట్టాల అమలు చేసి, మా యొక్క దళిత సామాజిక వర్గాల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో బలిగేరా ఏసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షులు, బండారి దేవిడ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో యూరియా కోసం రైతన్నల తండ్లాట



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దర్జాగా బతికిన రైతన్నకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హరిగోశలు ఉన్నాయి. ఈ రాష్ట్రములో రైతన్నలు అధికారుల కాళ్ళు మొక్కే దుస్థితి రావడం అత్యంత బాధాకరం అని "ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదనే వాస్తవాన్ని ఈ పాలకులు ఎప్పుడు గుర్తిసారు. ఇంకెప్పుడు రైతన్న యూరియా కష్టాలు తీర్చుతారు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డికి కండ్లకు కనపడటం లేదా, చెవులకు వినపడటం లేదా నీకు పరిపాలన చేతకాకపోతే సీఎం పదవికి రాజీనామా చెయ్ అంటూ విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క రైతన్నకు యూరియా ఇబ్బంది లేకుండా రైతులకు ఇచ్చిన నాయకుడు తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 24గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే , కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేసుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను పీడిస్తూ గద్దెనెక్కి కూర్చున్న రేవంత్, మంత్రులు దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చెయ్యాలి. ఆనాటి రోజులు తెస్తా అని చెప్పి యూరియా కోసం లైన్లో చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల గోస మీకు కనిపిస్తలేదా ప్రభుత్వాలు రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని, పంటలకు అత్యవసరమైన యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు పడుతున్న బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ఒకవైపు వర్షాలు వస్తున్నాయి, మరోవైపు పంటలకు ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా నిల్వలు లేవని చేతులెత్తేసింది. కాంగ్రెస్, బీజేపీ రెండు ఒకటే దొందు దొందే.. ఈ డబుల్ గేమ్ ఆపాలి. అధికారులు, మంత్రులు స్పందించి, ఎక్కడి నుంచైనా యూరియాను వెంటనే తెప్పించి రైతులకు ఇవ్వాలి. లేకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుంది. రైతుల పక్షాన నిలిచి, రైతుల సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు హెచ్చరిక చేశారు. సకాలంలో యూరియాను అందించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తొత్తినోని దొడ్డి శివకుమార్, వెంకటేష్, ముద్దన్న గౌడ్, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణులు సాధించాలి




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డిఈవో రమేష్ కుమార్ అన్నారు, తెలకపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన టిఎల్‌జిఎం మేళాలో పాల్గొని మాట్లాడారు, విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంచాలని డిఈఓ సూచించారు,30 పాఠశాలలు పాల్గొనగా ఒక్కో పాఠశాల నుంచి తెలుగు ఆంగ్లం గణితం పరిసరాల విజ్ఞానం నుంచి 120 పాఠ్యాంశాలు తీసుకొచ్చారు, వివిధ పాఠశాలలు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి, మేళాలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా మండపాలు వేసుకోరాదు.. కమిషనర్ మహమ్మద్ షేక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రోడ్డుకు అడ్డంగా వినాయక మండపాలు వేసుకో రాదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. సోమవారం రాత్రి, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డితో కలిసి మున్సిపల్ పరిధిలోని వినాయక మండపాలను పర్యవేక్షించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, రోడ్డు బ్లాక్ చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని, దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ సేద్యం పై ఆగాన : లావణ్య రామనారెడ్డి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండలంలోని కారువంగ గ్రామం , రాష్ట్రంలోనీ రైతు వేదికల ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం చేపడుతున్న టువంటి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కారువంగా గ్రామానికి చెందిన సేంద్రియ సాగులో నిష్ణాతులైన శ్రీమతి లావణ్య రమణారెడ్డి గారి క్షేత్రం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా శ్రీమతి లావణ్య రమణారెడ్డి సేంద్రియ సాగులో వారు చేపడుతున్నటువంటి విధానాల గురించి అదే విధంగా నేల ,పర్యావరణం పరిరక్షణ తోపాటుగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే విధానాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని శ్రీమతి సుధారాణి గారు సీనియర్ సైంటిస్ట్ అగ్రోనమిస్ట్ అదే విధంగా శ్రీమతి శ్రీదేవి గారు కె వి కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ , శ్రీమతి శైల ఎంటమోలాజిస్ట్ తో పాటుగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పి .నర్మద విస్తరణ అధికారులు విజయ్ కుమార్ ,సంతోష్ ,అన్వర్ పాషా, శ్రీ రమణా రెడ్డి గారు పాల్గొనడం జరిగింది.

## మట్టి. గణపయ్యలను తయారుచేసిన విద్యార్థులు



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్త తాండ పరిధిలోగల శాస్త్ర ఇంటర్నేషనల్ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం విద్యార్థులు మట్టి గణపయ్యలను తయారు చేశారు ఈ సందర్భంగా వినాయక చవితి పురస్కరించుకొని ప్రిన్సిపల్ రవితేజ. ఆధ్వర్యంలో. పర్యావరణం పట్ల విద్యార్థులకు అవగాహన. కల్పించారు విద్యార్థులు వండ్రుమట్టిని తీసుకువచ్చి చిన్నచిన్న గణనాథులను. తయారు చేశారు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలని. విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. వైస్ ప్రిన్సిపల్ మోహన్. ఉపాధ్యాయులు. సంధ్య రాణి. కళావతి. తన్మఇ. విజయలక్ష్మి. రేణుక. పావని. సిద్ధార్థ. శ్యాంబాబు. వామన్ తదితరులు పాల్గొన్నారు.

## దాడులను వ్యతిరేకిస్తూ న్యాయవాదుల నిరసన



**పాలమూరు మేజర్‌న్యూస్:** న్యాయవాదులపై దాడులు అరికట్టాలని, న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని,ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని న్యాయవాదుల సంఘం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణం ఎదురుగా విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయావాదులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, దాడుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచపి న్యాయవాదులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది ఎన్. పీ వెంకటేశులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు కార్యవర్గ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం పీఏసీఎస్ కార్యాలయం వద్దకు రాగా సిబ్బంది స్టాక్ లేదన్నారు.దీంతో యూరియా స్టాక్ లేకపోవడాన్ని నిరసిస్తూ రైతులు స్థానిక సింగిల్‌విండో కార్యాలయం నుండి మండల కేంద్రంలోని ఎర్రసత్యం చౌరస్తాలోకి చేరుకొని,రైతులకు సరిపడ యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు.దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది, ఈ ధర్నాకు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ విక్రమ్,తహసిల్దార్ కు సమాచారం ఇవ్వగా,తహసిల్దార్ శ్రీనివాస్ ధర్నా దగ్గరికి చేరుకుని,రెండు లారీల యూరియా మంగళవారం వస్తుందని,మండలంలో యూరియా సమస్య గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,సీనియర్ నాయకులు నాగిరెడ్డి,ప్రతాప్,గండు చెన్నయ్య,రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్ట్ బహిష్కరణ...



**కోస్గి మేజర్ న్యూస్:** కూకట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం రోజు కోస్గి మున్సిఫ్ కోర్టు లో న్యాయవాదులు విధులను బహిష్కరిచారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గందె ఓంప్రకాష్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.లాయర్లపై తరుచు దాడులు జరుగుతున్న తీరుపై న్యాయ వాదులలో ఆందోళన కలిగిస్తోందిని అన్నారు.ప్రభుత్వం స్పందించి వెంటనే లాయర్ శ్రీకాంత్ పై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో బార్ అషోసియేషన్ న్యాయవాదులు ప్రభాకర్, మురళి మోహన్ నామాజీ, రాజలింగం, బీమేష్, రాజురెడ్డి, మల్లేష్, తాజ్ ఖాన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం..



**కోస్గి మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి ఉత్సవాలలో మట్టి గణపతులను పూజించాలని కోస్గి పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు అన్నారు.మంగళవారం వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో స్థానిక ప్రజలు మట్టి వినాయకులను పంపిణి చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటానికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులను పెట్టొరదని అన్నారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## ఊట్కూర్ ప్రత్యేకాధికారి ఉమాపతికి సన్మానం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల ప్రత్యేకాధికారి కె. ఉమాపతి డి.ఎస్.సి. డివోగా పదోన్నతి పొంది నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అవ్వడంతో మంగళవారం మండల అధికారులు, సిబ్బంది ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ, గత 11 నెలలుగా ప్రత్యేకాధికారిగా పనిచేసిన ఉమాపతి గారు ప్రభుత్వ పథకాల అమలులో విశేష కృషి చేసి ప్రజలకు మేలు చేకూర్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంవో ఎం.ఎల్.ఎన్.రాజు, ఏపీవో లక్ష్మి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, జగదీష్, అశోక్, ఈజీఎస్ మధురిక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ వాలీబాల్ జిల్లా జట్టులో గుండుమాల్ విద్యార్థికి చోటు



**గుండుమాల్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18,19 జరిగిన వాలీబాల్ పోటీలలో పాల్గొని నారాయణపేట జిల్లాకు ప్రతినిత్యం వహించి కీర్తన అనే విద్యార్థిని జాతీయ అండర్ 15 పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో నారాయణపేట జిల్లాను మూడవ స్థానములో నిలపడంలో ప్రతిభ చూపిన కీర్తన జాతీయ అండర్ 15 జట్టులో స్థానం దక్కిందని అన్నారు.పూణేలో జరిగే జాతీయ పోటీలలో గుండుమాల్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## వైభవంగా శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని త్రైత సిద్ధాంతం ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పద్మావతీకాలనీలోని సమితి వేదికలో ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం శ్రీకృష్ణుని ప్రతిమకు పూజలు నిర్వహించి పల్లకీసేవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మావతీకాలనీ నుంచి ప్రారంభమైన పల్లకీసేవ ఊరేగింపు శ్రీనివాసకాలనీ, మెట్టుగడ్డ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, న్యూటౌన్ మీదుగా అర్టీసీ బస్టాండ్ వరకు అక్కడి నుంచి తిరిగి కార్యాలయం వరకు నిర్వహించారు. ఊరేగింపులో భక్తుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటాలు, భజనలు, భక్తిగీతాలు ఆలపించారు. ఊరేగింపులో ఇందూ జ్ఞాన వేదిక మహబూబ్నగర్ కమిటీ ప్రతినిధులు నాగ్యనాయక్, విజయభాస్కర్ రెడ్డి, రాఘవేందర్, తిరుపతయ్య, బుచ్చిలింగం, యాదయ్య, కిశోర్, శ్రీనివాసులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో సత్తా చాటిన్నట్లు పిడి రాకేష్ శర్మ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 శుక్రవారం జిల్లా కేంద్రంలో కార్యదర్శి రమణ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో హైస్కూల్ చెందిన 8 తరగతి చదువుతున్న శాలిని హై జంప్ లో జిల్లా ప్రథమ స్థానం,6 వ తరగతి నవ్య శ్రీ లాంగ్ జంప్ లో రెండవ స్థానం,9 వ తరగతి చరణ్ జావెలిన్ త్రో లో జిల్లా రెండవ స్థానం,10 తరగతి శివకుమార్ మూడో స్థానంలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందినట్లు తెలిపారు. ఆనంతరం ఆ విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి మురళీధర్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు అభినందించి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీధర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, రమేష్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
27 ఆగష్టు 2025

## పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేయరాదు

## కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేరాదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పలు వార్డులలో కమిషనర్ పర్యటించి శానిటేషన్ పనులను పర్యవేక్షించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో చెత్తాచెదారం ఎక్కడ పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు, దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు, అదేవిధంగా వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని గచ్చిబౌలి రోడ్డులో నాటుతున్న మీడియన్ ప్లాంటేషన్ మొక్కలను, పార్కులను పరిశీలించారు, ఆయన వెంట శానిటేషన్ ఇన్స్పెక్టర్ రంగన్న, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ కు చెందిన దయ్యం మషమ్మ 60 సంవత్సరాల వృద్ధురాలు అదృశ్యమైనట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు సోమవారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి ఇంటికి రాకపోవడంతోచుట్టుపక్కల బంధువులతో వెతకగా ఆచూకీ లభించకపోవడంతో కొడుకు దయ్యం రాజు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శివకుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మండల ఏఎంసీ డైరెక్టర్ శివకుమార్ ను తన నివాసంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,జిల్లా మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలు మంగళవారం పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హరలింగం,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహులు, కాంగ్రెస్ యువత అధ్యక్షులు నీలకంఠం, ఖాజా, కోట్ల రాజేష్ బంక వెంకటయ్య, బంక మల్లేష్, బాబర్, తిరుపతయ్య, కొల్లి నరసింహులు, ఎరుకలి రాము, ఆనంద్, పుట్టి శ్రీనివాస్, మరికంటి నర్సింలు తదితరులు ఉన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

## ఏఈఓ రాజేష్ కు బిఆర్ ఎస్ వినతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో యూరియా దొరకక రైతన్న అవస్థలు పడుతున్నారని బిఆర్ఎస్ నేతలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల విస్తరణ అధికారి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా చేయలేని దుస్థితిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఉందని నాయకులు ఎద్దేవా చేశారు. మార్పు మార్పు అంటూ ఊక దంపుడు ఉపన్యాసం ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ఒక్క రైతుకుడా సంతోషం గా లేని పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుమాలిన ప్రభుత్వం నిర్ణయాల వల్లే రైతన్నలు ఆందోళనకు దిగుతున్నారని మండల భారత రాష్ట్ర సమితి మండల నాయకులు మండిపడ్డారు. రైతులకు సరిపడా యూరియా అందజేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు, సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, మండల సర్పంచ్ ల మాజీ అధ్యక్షులు మోహన్ గౌడ్, అజయ్ కుమార్ రెడ్డి , పల్లమరి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు శివ శంకర్ గౌడ్, సాయిలు, ఇబ్రహీం, అనిల్ ,లక్ష్మణ్, రియాజ్, వివిధ గ్రామాల పార్టీ అధ్యకులు మరియు మండల యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీ విలీన గ్రామాలు: పి జయలక్ష్మి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని,విలీన గ్రామాల అభివృద్ధిపై మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రజాసమస్యలు పట్టించుకోవడంలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పీ జయలక్ష్మి %ు% సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సిపిఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆర్ ఎం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పీ. జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .అనంతరం సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో రాజనగరం నాగవరం శ్రీనివాసపురం మర్రికుంట నర్సింగ్ గాయపల్లి మరియు పెబ్బేరు కొత్తకోట ఆత్మకూర్ అమరచింత మున్సిపాలిటీల్లో విలీన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిని మున్సిపల్ పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మురికి కాలువలు, అంతర్గత రోడ్ల నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నూతనంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇవ్వడం లేదని తెలిపారు. పేదలు ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి,దళిత బందుకు నోచుకోని దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా న్యాయం చేయడం లేదన్నారు. మర్రికుంట గ్రామానికి చెందిన అనేకమంది పేదలు ఆకుకూరలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనిని ఎత్తివేయడంతో మహిళలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.విలీన గ్రామాలలో పన్నులు వసూలు చేయడంపై మున్సిపాలిటీ అధికారులకు ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని తెలిపారు.ఉపాధి అవకాశాలు లేక పన్నుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు విలీన గ్రామాల అభివృద్ధి పై శ్రద్ధ పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి మునిసిపాలిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లాలోని స్థానిక సమస్యలన్నింటిని జిల్లా అధికారులు స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకొని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వనపర్తి మున్సిపాలిటీలో దళితవాడకు స్మశాన వాటిక లేక అనేక అవస్థలు పడుతున్నారని స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని అన్నారు. దళిత వాడ నుండి ప్రధాన రహదారికి పోయే మార్గంలో మారెమ్మ కుంట దగ్గర ఉన్న ఇరుకైన రోడ్డును నిర్మాణం చేసి అభివృద్ధి చేయాలని, గాంధీనగర్ లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని, గాంధీ చౌక్ లో రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు .దళితవాడలో రోడ్లు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. రాజు, సిపిఎం నాయకులు బొబ్బిలి నిక్సన్, గంధం మదన్, బాల గౌడు, ఎస్ రాము తదితరులు పాల్గొన్నారు.

## వివోఏలతో వెట్టి చాకిరీ చేయించడం సరికాదు. - జిల్లా అధ్యక్షురాలు సుమలత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఐకెపివివోఏలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించడం సరికాదని సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ఐకెపి వివో ఏ ల ఉద్యోగుల సంఘం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సుమలత మాట్లాడుతూ ఐకెపీ వివో లకు ప్రభుత్వాలు అనేక ఆన్లైన్ యాప్ లు తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వివోఏ లకు కనీస వేతనం రూ. 26వేలు, ఇన్సూరెన్స్ సౌకర్యము, ల్యాప్ టాప్, నెట్ సౌకర్యాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వివో ఏ లను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వివో ఎలా పాత్ర ఎంతో ఉన్నదని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వివో ఎలా శ్రమను గుర్తించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల ఆందోళన చేపడతామని సుమలత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఐకెపి వివో ఏల సంఘం నాయకులు అంజయ్య, దుర్గయ్య, వెంకటయ్య, జంగమ్మ, దేవయ్య, రామస్వామి, శ్రీనివాసులు, మల్లేష్, అరుణ్, రాధా, లక్ష్మమ్మ, రాజేందర్, సైదులు, తిరుపతయ్య, దివ్య రూపిని, శ్రీలత, సల్మా, గంగ, విజయ, ఈరన్న, షబానా, చంద్రకళ, రాధా, అలివేల వనిత లక్ష్మి జ్యోతి రవి పద్మ సత్యవతి, నరసింహ, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, జంగయ్య, లావణ్య, శైలజ, స్వాతి, విజయ, కృష్ణవేణి, కళ్యాణ్, సువర్ణ, ధర్మయ్య తదితరులు ఉన్నారు.

## ఈనెల 29న ఫిట్ ఇండియా సైక్లింగ్ ర్యాలీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు,జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా శుక్రవారము మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పిట్ ఇండియా సైక్లింగ్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పి డి, పి ఈ టి లు, విద్యార్థులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ,అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు మట్టి రోడ్డులో బాల బాలికలకు 5 కిలోమీటర్లు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్స్ అందజేస్తామని,రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని, సైకిలింగ్ జాతీయ స్థాయి క్రీడాకారులకు ఘన సన్మానం ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం ఒక మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి. గోపాలం మాట్లాడుతూ14 సంవత్సరాల లోపు బాల బాలికలు 2012నుండి 2014 మధ్యన జన్మించి ఉండాలి. 16 సంవత్సరాల లోపు బాల బాలికలు 2010 నుండి 2011 మధ్యన జన్మించి ఉండాలి .18 సంవత్సరాల లోపు బాల బాలికలు 2008 నుండి 2009 మధ్యలో జన్మించి ఉండాలి. 18 సంవత్సరాలు దాటిన మహిళలు, పురుషులు 2007 కు ముందు జన్మించి ఉండాలి. ,ఈ జిల్లా స్థాయి 5 కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలను మట్టి రోడ్డులో మక్తల్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొను క్రీడాకారులు తమ సొంత సైకిల్లుతో, బోనఫైడ్ ,ఆధార్ కార్డుతో పాల్గొనాలని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొని ,సర్టిఫికెట్స్ పొందిన వారు స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు పొందుటకు, పై చదువులు చదువుటకు చాలా చాల ఉపయోగపడతాయిని, బి.గోపాలం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ,నిర్వాహన కార్యదర్శులు అమ్రేష్, విష్ణువర్ధన్ ,దామోదర్ ,రమేష్ కుమార్ పాల్గొన్నారు.మిగతా వివరాలకు 77 02 71 31 39 నెంబర్ను సంప్రదించగలరు..

## బోనాలు మన ఆత్మీయ సంప్రదాయం.మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని వెన్నచర్ల గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కోటమైసమ్మ, పోషమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు మన గ్రామీణ సంస్కృతికి అద్దం. మన పూర్వీకులు స్థాపించిన సంప్రదాయాన్ని తరతరాలుగా కొనసాగిస్తూ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం విశేషం. బోనాల ద్వారా మనం దేవతల కృపను కోరుకుంటూ గ్రామ ప్రజల శాంతి, సౌఖ్యం, క్షేమం సాధించాలని ఆకాంక్షిస్తాం. ఇటువంటి ఉత్సవాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయి. యువత ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు మొలకలతో బోనాలు ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో పోషమ్మకు మొక్కులు చెల్లించారు. మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలలకు మండల స్థాయి సమీక్ష సమావేశం ను మండల విద్యాధికారి సురేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలు, పరీక్ష ఫలితాల ఆన్లైన్ నమోదు విద్యార్థుల హాజరు శాతం తదితర అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరేష్, రమేష్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం సిబ్బంది వెంకటేశ్, విజయ్ సిఆర్పి లు పరమన్న పద్మ పాల్గొన్నారు.

## భూగ్రహం కాపాడుకుంటేనే జీవజాతికి మనుగడ..



**కోస్గి మేజర్ న్యూస్:** భూగ్రహాన్ని కాపాడుకుంటేనే జీవజాతికి మనుగడ ఉంటుందని హరిత విప్లవ మండలి అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాబార్డ్ డీడీ ఎం షణ్ముఖ శర్మ లు అన్నారు. మంగళవారం కోస్గి మండలం మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ, సి జి ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం పెరిగితేనే వాతావరణంలో సమతుల్యత ఏర్పడి జీవులు నివసించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. పాఠశాల ఆవరణలో 24 రకాల అరుదైన ఔషధ మొక్కలచే ఏర్పాటుచేసిన మెడిసినల్ గార్డెన్ ను వాన నీటి సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన ఇంకుడుగుంతలను, సహజ ఎరువుల కోసం ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్లను, ఆరోగ్యకర కూరగాయల కోసం ఏర్పాటుచేసిన పాఠశాలలోని కిచెన్ గార్డెను వారు ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ తిలకించారు. విత్తన బంతులు, పిచ్చుకల గుళ్ళు, చేతి సంచులు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖధికారి లక్ష్మణ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, ఎర్త్ క్లబ్ సమన్వయకర్త వార్ల మల్లేశం, ఉపాధ్యాయులు సిద్రాములు, త్రిగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలు




**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు కొక్కు గౌతం మాట్లాడుతూ %-% "పేదల సేవకు జీవితాన్ని అంకితం చేసిన మదర్ తెరిసా మానవతామూర్తి. ఆమె స్థాపించిన 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ' ప్రపంచవ్యాప్తంగా వేలాది పేదలకు సేవలందిస్తోంది" అని అన్నారు. కార్యక్రమంలో తరుణ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని తయారు చేసిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పర్యావరణ హితమైన విధానంలో మట్టి వినాయకుడిని తయారు చేశారు. వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సలహా మేరకు విద్యార్థులు స్వయంగా మట్టి వినాయకుడిని రూపొందించారు. ఈ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కలిసినప్పుడు పర్యావరణానికి నష్టం కలుగుతుందని గుర్తించిన విద్యార్థులు %-% "మట్టి వినాయకుడు మన సాంప్రదాయానికి దగ్గరగా ఉండడమే కాకుండా, ప్రకృతికి హాని అనే అవగాహనతో ఈ ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ %-% "పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు చేస్తున్న ఈ చర్య సమాజానికి ఆదర్శం. ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతిష్టిస్తే ప్రకృతి కాపాడబడుతుంది" అని తెలిపారు.

## వనపర్తి పట్టణ కేంద్రంలో కర్రెమ్మ గుడి వృద్ధాశ్రమం

### - అధికారపక్షం ఇవ్వదు.. ప్రతిపక్షం నోరెత్తదు

### - రేవంత్ రెడ్డి తో తాడో పేడో తేల్చుకుందాం...కొమ్ము చెన్నకేశవులు మాదిగ,మకాం శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు అధికారపక్షానికి ఉరితాడుగామారబోతుంది వనపర్తి నియోజకవర్గ పట్టణ వికలాంగులు మరియు చేయూత పెన్షన్దారుల సమావేశం వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాగర్జనకు పట్టణ కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర మరియు వృద్ధఅనాధ ఆశ్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి – విహెచ్పిఎస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మకాం శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కుశ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంధం గట్టయ్య మాదిగ,కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ ప్రతిపక్షాల అసమర్థత వల్లే అధికార పక్షం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, అధికార పక్షం ఇవ్వదు.. ప్రతిపక్షం నొరెత్తదు 2023 తెలంగాణ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ ?4000/. నుండి ?6000/. కి, వృద్ధుల,వితంతువుల, చేనేత, కల్లుగీత, బీడీ కార్మికుల పెన్షన్ ?2000/. నుండి ?4000/. సెప్టెంబర్ 9న హైదరాబాద్, పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మహాగర్జన లోపు పెంచకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో 65 లక్షల పెన్షన్ దారులు వారి కుటుంబ సభ్యుల తడాక ఏంటో చూపిస్తామని, అదేవిధంగా రేవంత్ రెడ్డి మోసాన్ని ఎండగట్టకుండా ఫామ్ హౌస్ లో మౌనంగా మత్తులో తూగుతున్న ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేయూత పెన్షన్ దారులకు ఇప్పటి వరకు 42000, వికలాంగులకు 84000 అప్పు పడ్డారని, పేదోళ్ల కడుపుకొట్టి భూస్వాములకు కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి దోచి పెడుతున్నారని, ఈ మోసాన్ని, నిర్లక్ష్యాన్ని పెన్షన్ దారుల ఇక నుండి సహించబోరని హెచ్చరించారు. ప్రపంచ చరిత్ర లో చిరస్థాయి గా నిలిచేలా లక్షలాదిమందితో మహాగర్జన జరుగుతుందని, ఆ మహాసభ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ , గంధం లక్ష్మయ్య, పి శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,గంధం కృష్ణయ్య, వి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ శెట్టి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, చందయ్య, వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** హన్వాడ మండలం లోని అమ్మాపూర్ తాండ, లింగన్న పల్లి గ్రామాలలో ముడా నిధుల ద్వారా పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా అమ్మాపూర్ తండాలోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణపు పనులకు అనంతరం లింగన్న పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న షెడ్ నిర్మాణపు మిగులు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, నాయకులు కృష్ణయ్య యాదవ్, షబ్బీర్, వెంకటయ్య, కేశవులు, శ్రీశైలం యాదవ్, యాదిరెడ్డి, వెంకటయ్య, వడ్ల శేఖర్ , శ్రీనివాస్ యాదవ్, రాజు చారి, బాబు యాదవ్, తిరుమల్ యాదవ్, బాల్ రెడ్డి, కాటమయ్య , నరసింహారెడ్డి , సత్తయ్య ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల పరిహారం వెంటనే చెల్లించాలి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన బీజేపీ నాయకులు




**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం భారతీయ జనతా పార్టీ రేవల్లి మండల అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ ఆదేశానూసారం ముంపు బాధితుల పరిహారం కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూతన జిల్లా కార్యదర్శి మనీ వర్ధన్ సాగర్, మండల ఇంచార్జ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టు ముంపునకు గురైన భూ నిర్వాసితుల కు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరూతు తహసీల్దార్ లక్ష్మి దేవి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.మనీ వర్ధన్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపు వైఖరి విడాలని, బాధితుల తరపున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమ చేపట్టినట్టు తెలియజేస్తూ, ఈ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న కూడా గ్రామాలలో సమస్యలు కుప్పలు కుప్పలుగా ఉన్న కూడా పట్టించుకోవడం లేదని, గ్రామాలలో సర్పంచులు లేక కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా వెనుతిరిగి వెళ్లి పోతున్నాయి, అవి ప్రజలను ఉపయోగపడడం లేదు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మెగా రెడ్డి మండలాల్లో పర్యటించి ఫోటోలు దిగి మీడియా ముందు హడావిడిగా చేసి వెళ్లారు తప్ప క్షేత్రస్థాయిలో పనులు ఏవి ప్రారంభం కాలేదన్నారు. రేవల్లి మండలానికి రావడానికి సరైన బిటి రోడ్డు నిర్మాణాలు కూడా లేవని, దానితో పాటుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ నిర్వాసితులకు ఇంకా చాలా మందికి లబ్ధి చేకూరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని గుర్తు చేశారు. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజయ్ గౌడు , మండల ప్రధాన కార్యదర్శిలు రాము, తిరుపతి,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జమ్ములు,బీజేవైఎం పరుశురాములు, మండల కోశాధికారి పవన్,ఉపాధ్యక్షుడు లింగస్వామి యాదవ్,రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు జిల్లా పోలీసుల సూచనలు : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్...

### - ప్రశాంత వాతావరణంలో గణేష్ పండుగను భక్తి భావంతో నిర్వహించుకోవాలి.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా విద్యుత్ ప్రమాదాలు జరిగి చాలా మంది యువకులు మరణించారు. కావున దానిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లాలో గణేష్ విగ్రహాల రవాణా మరియు సంస్థాపన అంతటా జరుగుతున్నందున, మండపాల నిర్వాహకులు ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు క్రింది సూచనలు తప్పకుండా పాటించాలి. మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు/ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదు. మండపాలలో ఎల్సీబీ (ఎర్త్ లీకేజీ సర్క్యూరిటీ బ్రేకర్) మరియు అవసరమైన ఎంసీబీ ఏర్పాటు చేయాలి. మండపాల వైరింగ్ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయాలి. వైరింగ్లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలి. కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్తో ఉపయోగించాలి. సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలి. అవసరమైతే తగిన ఇన్సులేషన్ పెట్టాలి. వైర్లు నేలమీద వేయరాదు. తప్పనిసరిగా వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.సరైన ఎర్తింగ్తో 3-పిన్ ప్లగ్‌లు ఉపయోగించాలి. మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలి. సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మన్ లేదా జేఎల్ఎం అనుమతి లేకుండా మార్పులు చేయరాదు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.కావున గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా పై సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేసారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో మట్టి వినాయకులను ప్రతి వార్డుకు 20 చొప్పున మట్టి వినాయకులను స్థానిక మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ తో కలిసి భక్తులకు ప్రజలకు పంపిణీ చేశారు. ప్రజలందరూ కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి. ఎవరు వినాయక చవితి సంబరాలలో ప్రజలందరూ కూడా సంతోషంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లకు మొబైల్‌తో పాటు డివైస్‌ల పంపిణి

### - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** గ్రామీణాభి వృద్ధి సంస్థ సెర్ఫ్, జిల్లా పోస్ట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు సామ్ సాంగ్ మొబైల్ ఫోన్లు, మంత్ర డివైజ్‌లు పంపిణీ చేయడం జరిగినది జిల్లాకు సెర్ప్ కార్యాలయం హైదరాబాదు నుండి 137 సాంసంగ్ మొబైల్స్ మరియు 137 మంత్రా డివైజ్‌లు రావడం జరిగింది వాటిని జలాల్పూర్ జాజాపూర్ తిప్రస్పల్లి, శ్రీనివాస్ లోకుర్తి, కంసాన్పల్లి బిపిఏంలకు జిల్లా కలెక్టర్ మొబైల్ ఫోన్లు, మంత్ర డివైజ్‌లు అందించడం జరిగింది జులై మాసానికి సంబంధించిన పెన్షన్లు 68,973 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 17,72, 77,856 రూపాయలు జులై మాసానికి సంబంధించిన వాటిని రెండు మూడు రోజుల తరువాత నుండి ముఖ గుర్తింపు యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మొగులప్ప డిఆర్డిఓ నారాయణపేట, జయన్న డిపిఎం జుబేర్ పోస్టల్ ఇన్స్పెక్టర్, సిఓ రాజేందర్ ఉమాకాంత్ వివిధ గ్రామాలకు సంబంధించి చెందిన బిపిఎంలు పాల్గొనడం జరిగింది.

## కొత్తకోటలో మండలస్థాయి బోధనా అభ్యాస సామాగ్రి ఎఫ్‌ఎల్‌ఎన్, టిఎల్‌ఎం మేళా

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్‌న్యూస్:** మండలస్థాయి బోధన అభ్యసన సామాగ్రి మేళాకు మండలంలో ప్రతి పాఠశాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానంకు సంబంధించి మేళా ఎంఈఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగినది. ఆ పాఠశాల నుండి తీసుకువచ్చిన బోధన అభ్యసన సామాగ్రి గురించి సంబంధిత ఉపాధ్యాయుడు వివరం గా తెలియజేయడం జరిగినది. తెలుగు ఇంగ్లీష్ గణితం మరియు పరిసరాల విజ్ఞానానికి సంబంధించి జడ్జిమెంట్ కొరకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్కొక్కరు జడ్జి మెంట్ చేయుట కొరకు రావడం జరిగినది. ప్రథమం ద్వితీయ తృతీయ బహు మతులు ఇవ్వడం జరిగింది. మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల కానాయి పల్లి కొత్తబిల్డింగ్‌నందు నిర్వహించడం జరిగినది. మార్కెట్‌చైర్మన్‌ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివా స్ రెడ్డి, గెజిటెడ్‌ప్రధానోపాధ్యాయులుభాస్కర్,నిర్మలాదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హన్వాడలో.. రూ. 56లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## హన్వాడలో ఎంపీ డీకే. అరుణ పర్యటన

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డీతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారభించిన ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మంగళవారం కారం తండాలో రూ. 20లక్షల ఎంఆర్‌ఈజిఎస్ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మరో రూ. 20లక్షలతో ఎల్లం భాయి తండాలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీవాస్ రెడ్డిలు ప్రారంభించారు. ఎల్లం భాయి తండా, శాఖారంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. గొండ్యాలలో రూ. 9లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కొనగట్టుపల్లి లో రూ. 6. 5 సిఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ అంజయ్య ,పద్మజ రెడ్డి బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఎంపీ అరుణకు హన్వాడ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# త్వరలోనే ప్రజాహిత పాదయాత్ర ప్రారంభిస్తా

### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబు పేట్ మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే ప్రజాహిత పాదయాత్ర-2 ప్రారంభించి జడ్చర్ల నియోజకవర్గంలోనీ ప్రతిగ్రామాన్ని సందర్శించి గ్రామం లోగల సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పర్యటనలో భాగంగా లోకిరేవు గ్రామంలో నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు, చౌడూరు గ్రామంలో పొలంలోకి దిగి వరి పైరుకు స్వయంగా యూరియాను చల్లారు, మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీము బారక్ చెక్కుల పంపిణీ,నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 28మంది లబ్ధిదా రులకు, 2074కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదని, త్వరలోనే గత ప్రభుత్వం అవినీతిని ఆధారాల తో బహిర్గతం చేస్తానని, తాను ఎమ్మెల్యేగా అయ్యాక నియోజకవర్గంలో ఎన్నో పనులు ప్రారంభమయ్యాయని, 20 కోట్ల రూపాయలతో నవాబుపేట్ నుండి దొండ్లపల్లి వరకు డబల్‌రోడ్డు పనులు త్వరలోనే పూర్తి అవుతాయని, మండలానికి 132కెవి సబ్ స్టేషన్ మంజూరు అయ్యిందని, కొల్లూరు మండల ఏర్పాటుకు కమిటీ పరిశీలనలో ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నిజాయితీపరులైన పార్టీకి సేవ చేసిన వ్యక్తులకు సీట్లు వస్తాయని ప్రజలు వారిని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంతి రెడ్డి,ఏఎంసి చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసివైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి, టిపిసిసిస్పోక్స్ పర్సన్ జహీర్ అక్తర్, నాయకులు భూపాల్ రెడ్డి,వాసు యాదవ్, వెంకటేష్ గౌడ్, కోట్ల రాజేష్, ఖాజా, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, అమరేష్, ఏఎంసీ డైరెక్టర్లు,యువత అధ్యక్షులు నీలకంఠ, బక్క బాలయ్య, నర్సింలు, రాజశేఖర్ సురేందర్ గోపాల్ నాయక్ ప్రభుత్వ అధికారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

### రెవెన్యూ అధికారుల తప్పిదంతో నామ్యతండా

# సర్వే నంబర్ 47లో గందరగోళం...!

- నివాస ప్రాంతాలను పట్టా భూమిగా మార్చిన వైనంపై రెండు వర్గాల మధ్య కొట్లాట...?
- ఐదు ఎకరాల 17 గుంటల భూమిని మూడు భాగాలుగా మార్చిన రెవెన్యూ అధికారులు...!
- మండల రెవెన్యూ అధికారుల తీరుపై మండిపడుతున్న నామ్యాతాండ ప్రజలు
- సమస్య పరిష్కారం కోసం ఆర్డీవో వద్దకు పంపిన తాసిల్దారు...!




**బాలానగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం నామ్య తండాలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మండల రెవెన్యూ అధికారుల తప్పిదంతో ? ఏకంగా తండాలో క్షణక్షణం భయాందోళన పరిస్థితులు కనబడుతున్నాయి.! సుమారుగా 50 సంవత్సరాలకు పైగా తాము నివాస గృహాలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నామని, ఇటీవల కాలంలో కొంతమంది తండా వాసుల సహకారంతో వారి స్వార్ధలబ్ధి కోసం స్థానిక మండల రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఏకంగా తాండలో ఉన్న ఐదు ఎకరాల 17 గుంటల నివాస ఇండ్లు ఉన్న భూమిని పట్టా భూమిగా మార్చుకొని లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేశారని ఆ తాండాకు చెందిన మాజీ సర్పంచ్ పిర్యా నాయక్, సేవ్యా నాయక్‌తో పాటు పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఈమేరకు బాలానగర్ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వారు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని నిలదీశారు. ! సంవత్సరం పైగా ఈ వ్యవహారంపై తాము తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని! ఆవేదన వ్యక్తం చేశారు. 5 ఎకరాల 17 గుంటల నివాస ప్రాంతాన్ని పట్ట భూమిగా మార్చే హక్కు రెవెన్యూ అధికారులకు ఎవరు ఇచ్చారని వారు ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల సహసాకారంతో కొంతమంది తండాకు చెందిన నాయకులతో కుమ్మకై తాము నివాసముండే ప్రాంతాలను పట్టాభూమిగా మార్చడం ఎంతవరకు సమంజసం అనిప్రశ్నించారు. ఆర్ఐ లాంటి అధికారులు చేసిన పంచనామను కూడా గాయబ్ చేశారని ? మండిపడ్డారు. నివాస ప్రాంతాలు ఉన్నాయో లేదో తాసిల్దార్ ఫీల్డ్ మీదికి వెళ్లి చూసి దాన్ని దానిని పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్న అవేమీ పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ చేసి పాస్ పుస్తకాలు అందజేయడం సిగ్గుచేటు అన్నారు. ఆర్ఐ ఫీల్డ్ మీదికి వెళ్లి పంచనామా చేసిన రిపోర్టునుసమగ్రంగా పరిశీలన చేసి ఆమోదించాల్సిన తాసిల్దార్ గుడ్డిగా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ? ప్రశ్నల వర్షం కురిపించారు. తమ తండాలో చిచ్చుపెట్టి గొడవలకు, భయాందోళన పరిస్థితులకు కారణమైన అధికారుల పైన, అక్రమాలకు పాల్పడిన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకునే వరకు విడిచిపెట్ట ప్రసక్తే లేదన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డినీ విలేకరులు వివరణ కోరగా తప్పిదం జరిగిన మాట వాస్తవమేనని ! సమస్య పరిష్కారం కోసం ఆర్డివోకు ప్రపోజల్ పంపడం జరిగిందనీ ఆర్డివో సూచన ప్రకారం సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ విషయంపై తాండవాసులు తాసిల్దారును ప్రశ్నించగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోను కలవాలని సూచించడం గమనార్హం.

## యూరియా కోసం రైతులు ధర్నా



**తెల్కపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి నెహ్రూ చౌరస్తాలో మంగళవారం వివిధ గ్రామాల రైతులు యూరియా కొరతను నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు, గత నాలుగు ఐదు రోజులుగా సింగిల్ విండో కార్యాలయం %యిఅ% దుకాణాల వద్ద అమ్ముతున్న ఎరువులు ఖాళీ అయ్యాయి, అధికారులు,నిర్వాహకులు యూరియా రేపు, మాపు వస్తుందని చెప్పుతూ కాలయాపన చేయడంతో విసిగిపోయిన రైతులు ధర్నాకు దిగారు, విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్, సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని రైతులను శాంతించే యత్నం చేశారు, రైతులు ఎస్సైతో వాదనలకు దిగారు, ఎట్టకేలకు ఎస్ఐ రైతుల ధర్నాను విరమింపజేసి సంబంధిత అధికారులతో మాట్లాడారు, యూరియా త్వరలో రానుందని, రైతులు ఓపిక పట్టి యూరియాను తీసుకోవాలని ఎస్సై సమాధానపరిచారు, రోడ్డు వెంట నిలిచిపోయిన వాహనాలను పోలీసులు రాకపోకలను పునరుద్ధరించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట,
అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్,
పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757